శ్రీ

# ఆనందబోధిని

సర్వవిషయముల చర్చ జేయు మాసపత్రిక.

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్
కని కల్ల నిజము దెలిసిన మనుజుడెపో నీతిపరుడు ॥

| సంపుటము ౨<br>Vol. 2. | ౧౯౩౨-వ సం॥ మార్చి ౧-వ తేది, మదరాసు.<br>Madras—1st March 1932. | సంచిక ౧౦<br>No. 10. |
|---|---|---|

## ఆయుధ విసర్జనమా? యుద్ధసన్నాహమా?

ప్రపంచమున శాంతియే వెలయవలయును, యింతటితో యుద్ధము లంతరింప వలయును, ఇందుల కవసరమగు ప్రయత్నముల నొనరించుటలో మా ప్రభుత్వ మెంతయు సహకార మొనరింపగలదనుచు జినీవాయందలి నానారాష్ట్ర సమాఖ్య యందు తరుచు గుమిగూడుచుండు ఆయా ప్రభుత్వ ప్రతినిధులు పలుకుచుండు టను మనము వినుచునేయున్నారము. ఇట్టిచర్చలు జరుగుచుండు నానారాష్ట్ర సమాఖ్యయందు భారతదేశమునకుకూడ నేతిబీరకాయ వాటమగు సభ్యత్వము కలదు. అందువలన ప్రభుత్వముచే నియమింపబడిన భారతీయులు ఇండియా ప్రతినిధులుగ జినీవానగరమున కేగుచుండుటయు అటజరిగెడు కార్యక్రమమందు నేవిధమునగాని పాల్గొనుట కవకాశము లేకయున్నను స్వదేశమునకు వారలు తిరిగివచ్చిన యనంతరము అంతర్జాతీయ సమాఖ్య యింతింత గావించుచున్నదనియు యీసమితితరపున కొంత తీవ్రప్రచారము మనదేశమునందు జరుగవలయుననియు ఒకటిరెండుపన్యాసముల నిచ్చెదరు. అంతటితో మనసభ్యత్వముయొక్క ఆద్యంతములు యేర్పడుచున్నవి. కాని భారతదేశమున కెట్టిమేలుగాని వొనగూడుచుండుట లేదు.

నేడు జినీవాయందలి నానారాష్ట్ర సమాఖ్య యితరవిషయములను కట్టిపెట్టి ఆయుధ విసర్జనముగురించి చర్చలు సాగించుచున్నది. ఇంగ్లాండు, ఫ్రాంసు,

స్పెయిను, రష్యా మున్నగు దేశముల ప్రతినిధులందరును కలసి తరుచు సమావేశమగుచుండుటయు తమతమ ప్రభుత్వముల తరపున వాదోపవాదములను సాగించుచుండుటయు తరుచు పాఠకమహాశయులు దైనిక పత్రికలందు తిలకించియే యుందురు. ఇటీవల రష్యాప్రతినిధి లిట్వినోఫ్‌గారు సంపూర్ణాయుధ విసర్జనము వాంఛించు నొక తీర్మానమును గొనిరాగ ఆతీర్మానమును బలపరచుచు మాటలాడుట కొక్క టర్కీ ప్రతినిధితప్ప వేరెవ్వరును ముందునకు రారైరి. అందువలన ఆతీర్మానము త్రోసివేయబడినది. ప్రస్తుత మొక ప్రత్యేకపు టాలోచనాసంఘము నియమింపబడుట జరిగినది. ఆ సంఘము నిర్ణయించు విషయము చర్చనీయాంశముగ గైకొనబడుననికూడ తెలియుచున్నది. ఈ ఆయుధ విసర్జనాసమయమున స్పెయిన్ ప్రతినిధి గావించియుండిన ప్రచురణము యూరపునందలి వివిధరాజ్యములయొక్క ఆంతరంగికోద్దేశమును తెల్లమొనరించుచున్నది. స్పెయిన్ ప్రతినిధి మదారియాగారి మాటలబట్టి యూరపుఖండమునకు ఆయుధవిసర్జనమన అంతరంగమం దెంతమాత్రమును యిష్టములేదని స్పష్టమైనది. ఇందుల కనుగుణ్యముగనే ప్రపంచ పరిస్థితులున్నవి. ఒకప్రక్క జపానుదేశము చీనాతో హాహాకారి పోరాడుచున్నది. నానారాష్ట్రసమాఖ్య వలదని వారించుచున్నను జపాను ప్రభుత్వము మంచూరియాను రుద్రభూమియొనరించియైనను హస్తగత మొనరించుకొన దలచియున్నది. జపానుప్రభుత్వము యుద్ధమాపెదమనుచునే యుద్ధము సాగించుచున్నది. నేడు వేలకొలది చీనాజనులను ధ్వంసమొనర్చుచున్న జపానుదేశముకూడ శాంతిసంస్థాపనా ప్రయత్నములయందు చేతులను కలుపుచునేయున్నది. ఇంక యూరపుఖండము వైపునకు మనదృష్టిని మరలింతము. ఇటలీదేశము ద్వీపకల్పము. అందువలన తీరముల సంరక్షణమునకని యెక్కువనౌకలు కావలయును, కాన నౌకల సంఖ్యయు సైనికుల సంఖ్యయు యెక్కువగావించుకొనుచున్నది. ఇంగ్లాండు ద్వీపము; కనుక యుద్ధనౌకలు లేనిదే ఒక నిముసమేనియు గడువదు. ఆధునిక యుద్ధపరికరములగు విషవాయు పరిశోధనలు అంతరాయములు లేకుండ సాగుచునే యుండవలయును. ఇంక ప్రాంసుదేశము ఆల్ప్స్ పర్వతములమీద వేలకొలది యువకులకు ఆధునిక యుద్ధరంగ వర్తనమున కవసరమగు తరిబియదు నొసంగుచునేయున్నది. అంతటితో నాగక ప్రాంసు పొలిమేరలందు బ్రహ్మాండమగు కోటలను నిర్మించి వాటిని ఆధునికయుద్ధ పరికరములతో నింపుచున్నది

ఈపైన బేర్కొనియున్న దేశములన్నియును ఆయుధ విసర్జనమునకై జినీవాయందు తీవ్రముగ ప్రయత్నించుచునేయున్నవి.

ఇంతటితో పాఠక మహాశయుల కొకదృశ్యము కన్పట్టగలదు. అందుమీద పాశ్చాత్య రాజ్యములు ప్రయత్నించుచున్నది ఆయుధవిసర్జనమునకో లేక యుద్ధ సన్నాహమునకో చదువరులే నిర్ణయించుకొనగలరు.

---

# మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ.)

ఆంధ్రస్త్రీలు-పోలీసు చర్యలు.—జాతీయోద్యమమందుచేరి విదేశవస్త్రాలయములు, కల్లుదుకాణములు మున్నగువాటికడ పికెటింగుచేయుట దేశమందన్ని ప్రాంతములందును సాగుచునేయున్నది. ఆంధ్రదేశమున పికెటింగుచేయు వాలంటీర్లకు తీవ్రముగు లాతీపోట్లుపడుచునేయున్నవి. లాతీలతో కాకున్నను యితరవిధముల ననుసరించి ఆంధ్రదేశమందలి స్త్రీలనుకూడ పోలీసులు అవమానకరమగు పద్ధతుల హింసించుచున్నారని తెలియుచున్నది. పికెటింగుచేసెడి స్త్రీలను అవసరచట్టముల ననుసరించి చెదరగొట్టవచ్చును; అటుగాకున్న బంధింపవచ్చును. అంతియెగాని స్త్రీలనుగాని పురుషులనుగాని అవమానపరచుటకు ఆర్డినెన్సులవకాశము లొసంగుటలేదు. అట్టియెడనున ఫిబ్రవరి 17-వ తేదీన గుడివాడనగరమున పికెటింగుచేసియుండిన నలువురు నారీరత్నములమీద పోలీసులు రంగునీటినిపోయుటయు అనంతరము వారిశిరములమీద ఊకయు తౌడునుపోయుటయు యేటినాయము? అంతయవమాన మొనరించిన యనంతరముకూడ వారలనటవిడువకుండ పోలీసులారీలో ఊరిబయటకు తీసికొనివెళ్లి అక్కడవారిని గాఢాంధకారసమయమున విడచియున్నారనికూడ తెలియుచున్నది. బెజవాడ సమీపమునగల గరికపఱ్ఱు గ్రామమునగల కల్లుదుకాణముకడ నలువురుస్త్రీలు పికెటింగుచేయుచుండగ పోలీసులు వారిని రంగునీటితో తడపివేయుటయెగాక సీసాలతో కల్లునింపి స్ఫృహదప్పిపడిపోవువర

కును స్త్రీలపై విసరుచువచ్చిరని తెలియుచున్నది. ప్రభుత్వపుదృష్టిలో కల్లుపాటల పికెటింగుకూడ పనికిరానిదైనను అట్టి పికెటింగుచేయువారిని శిక్షించుటుత్తమము కాగలదుగాని యీనీచమార్గముల నవమానపరచు టెంతమాత్రమును పనికిరాదు. దినదినమునకును పోలీసు అత్యాచారము లెక్కువయగుచున్నవేగాని తగ్గుచుండుట లేదు. ఇట్టియదనున ప్రభుత్వము దుండగములనొనరించు పోలీసు ఉద్యోగులమీద తగినచర్యను వెంటనే గైకొనవలసియున్నది.

ఛాందసుల లోకహితవు.——హిందూ ఛాందసులు నేటికిని బాల్యవివాహములే మాకు కావలయునని గగ్గోలుపెట్టుచుండుట వీరల స్వార్థమునే వెల్లడిచేయుచున్నదిగాని వేరెద్దియునుగాదు. బాల్యవివాహముల ఫలితముగ యేటేటను అననుకూలదాంపత్యములు బాలవితంతువులసంఖ్యయు యెక్కువయగుచున్నవి. నిత్యమును బాల్యవితంతువులలో కొందరుపాపము ఇంద్రియచాపల్యమునకులోనై కడకు గర్భవతులై రహస్యముగ ప్రసవించి, కనుపారగన్నబిడ్డలను కాపాడుకొనలేక వీధులలో నిశీధసమయముల విడచుచుండుటను నిత్యము వినుచునేయున్నారము. ఇటీవల బెంగుళూరునగరమున అభాగ్యవతియగు నొకవితంతువు తాను రహస్యముగ కనియుండినబిడ్డను నడివీధిని విడచిననేరమునకు న్యాయస్థానమున శిక్షింపబడియున్న సంగతి పాఠకులీపాటికి యెరింగియేయుందురు. అలహాబాదు, వారణాశి మున్నగు పుణ్యస్థలములందు సాధువులు, జోగులు, సన్యాసులు మున్నగువారల అత్యాచారములకులోనై అవస్థలపాలగుచుండు వితంతువులనుచూచియుకూడ బాల్యవివాహములే కావలయుననియు, బాల్యవితంతువివాహములు పనికిరావనియు గోలపెట్టుట అర్థరహితమైన ఘాతుకవర్తనమగుచున్నది. ఇంకనేనియు యీ ఛాందసులు తమ కపటవర్తనమును మానుకొనియెదరుగాక.

పంచదారవాడుక తగ్గింపుడు.——ఇతరదేశములనుండి భారతదేశమునకు యెక్కువగ దిగుమతిగావింపబడుచున్న వస్తుచయములో పంచదారయొక్కటి. భారతదేశమున ఉత్పత్తియగుచున్న పంచదారచాలనికారణాన విదేశములనుండి బీటుచక్కెర విరివిగా దిగుమతిగావింపబడుచున్నది. నాగరకభారతీయులు చాలమంది బెల్లమును పూర్తిగా వర్జించియున్నకారణముననను, పంచదార అంతయెక్కువగ భారతదేశము తయారుచేయకుండుటచేతను పంచదార దిగుమతి మరింత విపరీతముగ పెరిగిపోవు

చున్నది. ఇందుమూలమున విదేశములకు—సరకుధరగనేమి, డ్యూటీక్రిందనేమి, మారకము ననుసరించియేమి అపారముగ భారతీయులధనము పోవుచున్నది. కాన భారతీయులకీపంచదార యింత యెక్కువగ అవసరమాయను విషయము గమనింపదగినదై యున్నది. పంచదార వాడుక ప్రస్తుతమునకన్న కొంత తగ్గింపవలసియున్నది. అమెరికాదేశములో బీటుపంచదార తక్కువగ ఉత్పత్తియగుచున్న కారణమున దినమునకు ప్రతివ్యక్తియు ఒక పరిమాణమునిర్ణయించి అంతకన్న యెక్కువ పంచదార నెవ్వరునువాడరాదని శాసింపబడియెను. అట్టి శాసనము గాని, యితరదేశములనుండి చక్కెర దిగుమతిచేయరాదని ప్రభుత్వ ప్రకటనము వచ్చుననుగాని ఆస నిడుకొనరాదు. అట్టి యవసరమున మనంతమనమే సక్రమముగ వర్తింపవలసియున్నది. ప్రతిభారతీయుడును తాను వాడెడుచక్కెరయొక్క పరిమాణమును తగ్గించవలయును. ప్రస్తుతమునకువలెగాక దేహమునకు బలమునియ్యగల బెల్లమును సాధ్యమగునంతవరకు వాడుటకు ప్రతిభారతీయుడును పూనుకొనవలయును. ఆవిధమున ఆజన్మాంతముండవలసినదని మాయభిప్రాయముకాదు. ఇట్లు కొంతకాలము మనము దీక్షవహించునెడల యీలోననే మనదేశముననే యెక్కువచక్కెర ఉత్పత్తియగుటకు తగిన అవకాశములేర్పడగలవు.

**రాష్ట్రీయస్వపరిపాలనమా?**—ఉండివుండి కొందరు నాయకులు నిదురనుండి హఠాత్తుగామేల్కొని మధ్యకాలమున జరిగినయంశముల నించుకేనియు గమనింపకుండగ తమ ప్రాతపురాణములనే యేకరవుపెట్టుచుందురు. అట్టి వర్తనమునే శ్రీ సర్ శంకరన్నాయరుగారు నేడు స్టేట్ కౌన్సిలు సమావేశమునందు ప్రదర్శించియున్నారు. రాష్ట్రీయస్వపరిపాలనకు సంబంధించిన శుష్కోపవాదము లిదివరలో యెన్నియో మారులు జరిగియున్నవి. అట్టివాదనల సారాంశముగ కేంద్రప్రభుత్వమునందు బాధ్యతలేనిది రాష్ట్రీయస్వపరిపాలనము అర్థరహితమగు నేతిబీరకాయ సామ్యపు స్వపరిపాలనముకాగలదని శ్రీ శంకరన్నాయరుగారెరుంగకుండుట శోచనీయము. వీరు చెప్పినప్రకారము అర్హతగలరాష్ట్రములకు స్వపరిపాలనమిచ్చునెడల పరిస్థితులు ద్వంద్వప్రభుత్వ విధానమునందునకువలెనేయుండునని నొక్కివక్కాణింపవచ్చును. అనవసరమగు నిట్టి తీర్మానమును గొనివచ్చినందులకు వారు చింతించులాగున చేయగలపరిస్థితులు స్టేట్ కౌన్సిల్నం దేర్పడియున్నవని పాఠకులకెరింగింప సంత

సించుచున్నారము. శ్రీ శంకరన్నాయరుగారి తీర్మానమునకు సభకంతకును నలువురే అనుకూలాభిప్రాయమును గలిగియుండిరి. మిగిలిన వారందరును నిర్మొగమాటముగ వ్యతిరేకాభిప్రాయమును వెలిగ్రక్కుచు తీర్మానమును త్రోసి రాజనియుండుట ప్రజలకానందమును కలిగింపకమానదు.

భూస్వాముల తీరని ఆసలు.—ఆసకు అంతులేదను సామ్యమును మదరాసు రాజధానియందలి జమీందారుల వర్తనమును బట్టి ఋజువుచేయవచ్చును. రాష్ట్రీయ శాసన సభయందు ప్రస్తుతము భూస్వాములకుగల ప్రత్యేక సభ్యత్వముల సంఖ్య చాలదనియు తమ సంఘమున కధమము 12 సభ్యత్వములేనియు కావలయుననియు లోధియన్ విచారణ సంఘమునకు విన్నవింపుకొనిరి. భూస్వాముల కొక ప్రత్యేక నియోజకవర్గమే పనికిరాని సమయమున భూస్వాములు అధికమగు ఆసలను వెలిగ్రక్కుచున్నారు. ఇంతవరకును వీరు ప్రదర్శించిన వర్తనము నించుక తిలకించు నెడల వీరి విపరీతమగు ఆసయొక్క పరిమితి కొంతవరకును మా పాఠకులకు బోధకాగలదు. ఇదివరకు తమకుగల సభ్యత్వములను నింపుటయెగాక సాధారణ నియోజకవర్గములకు పోటీచేసియు ప్రజాప్రాతినిధ్యమును తామె సంపాదించుచున్నారు. ఇట్టి వీరి యాసల కనువగు మార్గములను చూపెడు కొన్ని ప్రజాపక్షములు కూడ అటనట బయలుదేరియుండుటయు వాటి నెట్టివిమర్శయు గావింపకుండవిడచుటయు రాష్ట్రీయ దౌర్భాగ్యము కాక వేరేమి! తండ్రి భూస్వాములతరపున శాసనసభ్యత్వము సంపాదించగ ఆతని కొమరుడు ధనసహాయమున సాధారణ నియోజకవర్గముతరపున పోటీచేసి శాసనసభయందు సభ్యత్వము వహించి కడకు సమయము వచ్చునసరికిరువురును ప్రజాశయములకు వ్యతిరేకముగ వోటుచేయుచుండుటకన్న ఘోరమింకొకటియుండదు. ముందు రానున్న మార్పునందు భూస్వాముల ప్రత్యేక నియోజకవర్గమును తొలగించుటయు, ప్రజాప్రాతినిధ్యమును భూస్వాములు వహింపకుండునటుల చేయుటయు, ప్రభుత్వమును ప్రజలును చేయవలసిన ముఖ్యకార్యములుగ మేమూహించుచున్నారము. ఇందుల కనువగు పరిస్థితులేర్పడుగాక.

భారత వైద్య విద్యాలయమందలి సాంఘిక కలహములు.—స్వర్గీయ శ్రీపానుగల్లు రాజాగారి కృషిఫలితముగ యీ రాష్ట్రమున కేర్పడిన భారత వైద్యవిద్యాలయమునందు ఆంధ్రతమిళభేదములు పెరిగి తత్ఫలితముగ యిరుపక్షములవారలును ఒకరినొకరు

కొట్టుకొనిరని వినుటకు పాఠకులెంతయు చింతగుందెదరు. శ్రీ వేమవరపు రామదా సుగారును మరికొందరు ప్రముఖులును విచారణసాగించిన యనంతరము ప్రకటించి యుండిన నివేదికబట్టియు మా ప్రతినిధి సేకరింపగలిగిన వివరములనుబట్టియు తమిళ విద్యార్థులే ఆంధ్రులయెడ యీర్ష్యగొని కయ్యమునకు డీకొనియుండిరని స్పష్టముగ తెలియుచున్నది. అంతియెగాక తమిళవిద్యార్థులు ముందునుండియు యీ కయ్యమునకు సిద్ధమైయున్నయట్లును ఆంధ్రులు అట్టి ప్రయత్నములుచేయకున్నయట్లును తెలియనగుచున్నది. తమిళవిద్యార్థులు శస్త్రచికిత్సాలయమందలి కత్తులతోవచ్చి ఆంధ్రవిద్యార్థులమీద వాటినిప్రయోగించి తీవ్రముగ గాయపరిచియుండు టెంతయు నింద్యము. ఒక్కవిద్యాలయమందలి వివిధసాంప్రదాయములకు చెందిన వారలీవిధమున పోరుసల్పు టెంతమాత్రమునుతగదు. అట్టిస్పర్థ బయలుదేరినసమయమున కల్లోలకారణము నరయకుండగ దానిని సమాప్తినందింపప్రయత్నించు టెంతమాత్రమును కూడనిపని. తాత్కాలికోపశాంతినికలిగించి విడచుచో ఆస్పర్థ మరలయెప్పుడో ఒకప్పుడు మరింత యెక్కువతీవ్రరూపమున కానుపింపకమానదు. కనుక కలహకారణములనరసి కారకులను తగినరీతిశిక్షించి సన్మార్గమును చూపుభారము విద్యాలయోద్యోగులమీదను, ప్రభుత్వముమీదనుకలదు.

శాంతిసైనికులు.—శాంత అహింసాతత్వములను ప్రపంచమందన్ని దేశములును అంగీకరించి ఆచరణయందుంచ నాశించుచున్నవని చెప్పవచ్చును. అహింసాతత్వమునే మూలసూత్రముగాగొని భారతజాతీయజీవనమును చక్కజేసి స్వాతంత్ర్యాదర్శమును సాగింపపూనియున్న గాంధీమహాత్ముని సిద్ధాంతములను ప్రపంచమందన్ని దేశములును అంగీకరించుచున్నవని చెప్పకతప్పదు. హింసను అహింసతో నెదుర్కొనుటలోనగల ఉత్కృష్టతను లోకమునకుచాటి దానిని ప్రత్యక్షముగ చూపియుండుట నెరింగిన ఇంగ్లాండు దేశీయులు నేడుతీవ్రముగసాగుచున్న చీనా జపానుయుద్ధమును నిలపుటకుగాను నిరాయుధులగు శాంతిసైనికదళరూపమున అడ్డురాతలపడియున్నారు. ఈదళమునందు రాజకీయమేధాసంపన్నుడు లాన్సుబెరీకూడ చేరియుండెనని వినిన పాఠకమహాశయులు అహింసాతత్వము యెట్టిమార్పులు గావించుచున్నదో గ్రహింపగలరు. విదేశములందలివారలు మహాత్ముని అహింసాతత్వము నగ్గడించుచుండిన యీ కాలముననేనియు స్వదేశమున వితండవాదములను గావించువారలు తమ యభిప్రాయములను మార్చుకొనెదరుగాక.

# విరహారాధిక.

(స్వర్గీయ బి. టి. కృష్ణమాచార్యులు.)

మురళిగానస్మరణ.—

సీ. శారద నవనీల నీరదంబులగెంట
సంబాడుదీప్తమై ఛాయగలుగ
భానుమరీచికావళి వియ్యములుసల్పు
మౌక్తికమణికాంతి మకుటమమర
మకుటాగ్రమున భావమర్మంబుగన్పర్చు
బర్హిబర్హపుకళల్ బర్వుచుండ
పంటకార్చికటి దంతతమ్ములబోలు
వీక్షణంబులసుధ వెల్లివిరియ
బాహువుల్ వంపుగఁ బట్టినకేలను
వరదాభయంబులావటముగాగ
చెక్కిళ్ళ నటియించు చెలువైనమొసలివా
గడ మద్దికాయల తళుకులమర
సంతతులానంద సదమల క్రమగా
సంబోనర్చుచు చుట్టునటనసేయు
కోణమందునపుష్ప గుచ్ఛంబు,
వనమాల కంఠసీమను నలంకారమొప్ప
బహిరంతరంబులఁ బలుచనిహారితార్ద్రి
మైశాల్వపార్ష్ణుల మాటువఋప
కదళికాండంబుల కరణినుండుపదము
లొకదానిపై నొకటొప్పుచుండ
సోగగానిడిన నిజోన్నతకరముల
పసిడిపిల్లన గ్రోవిభాసిలంగ

తే-గీ. ఆకుజొంపంబు లటసమత్తాడువేళ
గువ్వకవగూటఁ గూర్చుండి గుల్కుచుండ
అడవిసుమములు సిగ్గుబోనాడునపుడు
భంగసంఘాత కలయిత భవ్యవిరజ

భావశూన్యుల తెలుఁగునఁ బాలుచుండ
చెట్టుచాటున దాగుండి, చేష్టఁదక్కి-
చూడ్కి నాదిశనిలిపి నేఁ జూచుచుండ
మురళి మ్రోయించె త్రిభువనమోహనముగ
విశ్వమోహన సంగీతవిభవయశుఁడు,
లీలరూపుడు, బాలగోపాలమూర్తి.

దొంగకృష్ణా!

చెమ్మచెక్కలాడుదాము
చిన్నికృష్ణ వేగరమ్మ
చెలులఁగూడి నందనంపు
చెట్లనీడలన్

చెమ్మచెక్కలాడవద్దు
చెలులగూడఁ నేగవలదు
మోద మొసఁగు ప్రేమరాజ్య
మునకుఁబోదమూ

చాలుపోర సరసమింక
జాగుదోచె రమ్మురమ్మ
గోపికలును నీతోనాడఁ
గోరియుండిరీ

జాణవమ్మ! నీవుకుంద!
జక్కనన్ను మోసపుచ్చి
వనమునకును వెంటబెట్టు
కొనియెబోతివే!

(దొంగాట ప్రారంభము—రాధ దొంగ)

దొంగవీవు రాధ! పొమ్మ
దొరకినట్టి వారిఁదాకి

నన్నుఁజేరరమ్ము వేఁగ
నాతిపొమ్మికన్.

రాధ.—

వెదకివెదకి కాళ్ళునొవ్వ
లోదవెక్కృష్ణుఁ డెచటడాగె
అబ్బ! కొంటె కృష్ణుఁడమ్మ!
అలసిపోతినీ—

ఆకుజొంపములను లతల
నడఁగియుండెనేమొయనుచు
చెంతఁజేరివానిఁ గదుపఁ
జేయికందె, హా!

బాలకృష్ణుఁ డొకఁడెచాలు
పట్టుకొనను ఒరులనెపుడు,
బంగరంపుసామి నాకుఁ
బ్రభువు అతఁడే

ఆకుజొంప మదిగొకదలె
అచటనుండు నేమొదొంగ
పోయిపట్టుకొనెద పసులఁ
గాయుకృష్ణునిన్.

(కృష్ణుని పట్టుకొని)

నల్లసామి యిచటడాగి
నన్ను నలయఁ జేసితివిర
దోవయేది యిపుడునీకు
దొంగకృష్ణుఁడా!

———o———

# కబీరు సుభాషితములు.

౨

దేశదేశములనేలు రాజాధిరాజు కానిమ్ము, అన్నపానీయములకు కొరతపడి అవస్థలపాలగు యాచకుడు కానిమ్ము—ప్రపంచమున జన్మించిన యాతడు మరణించుట నిక్కవము. నవరత్నఖచితసింహాసనము నెక్కి కొలువుదీర్చియుండు రారాజు. ఆ ఉన్నతస్థానముననుండగనే అంతమందును; రెండవయాతడు బానిసయై సంకెలల చిక్కియుండగనే చనిపోవును.

* * *

పొరుగువానిభార్య పదునుకత్తివంటిది. నీపరిచయములోని కామెనుగొనిరాకుము. దశకంఠుడుకూడ ఆ కారణమున తన శిరములను గోల్పోయెను.

* * *

హృదయమే మానవునకు బలము, నీరసము, దుఃఖమును కలిగించును. హృదయమే స్థితియందుండునో చేయిదములు నాస్థితియందే యుండును.

* * *

హృదయమే మానవునకు విశాలవర్తనమును, పిసినిగొట్టుతనమును కలిగించును. హృదయమే మానవునికిరాజుగను లేక బిచ్చగానిగను చేయును.

ఓ బుద్ధిహీనుడా, ఇదియంతయు నీదే యని భ్రమింపకుము. నిన్ను నీశరీరమున కంటియుంచు వాయువులుకూడ నీవి కావు.

* * *

శరీరమందలి దట్టంపుటడవిలో విచ్చలవిడిగ విహరించు మదించిన వెర్రియేనుగవలె హృదయమున్నది. బుద్ధికుశలతయను అంకుశముయొక్క సహాయమున సక్రమవర్తనకలవడిన యాతడు హృదయమును చక్కని స్థితియందుంచగలడు.

* * *

అతియాస, ఆగ్రహము, ఉద్రేకము కలవారలకు ప్రేమ, ప్రయత్నమొనరించినను లభింపదు. వర్ణ, మత, సిద్ధాంత భేదములను పారద్రోలగలవారి దేప్రేమధనము.

* * *

నీతిపరుడందరికన్నను మిన్న. అభివృద్ధి కారణములగు ఉత్తమగుణరాసుల నిలయమగు ఆగారమే యాతడు. ముల్లోకములందలి అమూల్యధనములును నైతికవర్తనమునందిమిడియున్నవి.

* * *

దైవధ్యానము, వరుసతప్పకుండని పవిత్రనామోచ్చారణ, పవిత్ర్యకృత్యనితనిర్మ

హాణము, ఇంద్రియస్వాధీనత, పాండిత్య ప్రతిభ, ధీరతగలవారలు అసంఖ్యాకముగ నున్నారుగాని నైతికవర్తనముగలవ్యక్తులు మాత్రము బహు అరుదు.

* * *

నీవెవ్వానినైన యాచించుచో అందు మూలమున నీవు స్థానము, గౌరవము, సిగ్గు వీటిని కోలుపోయెదవు.

* * *

ఆభరణములు, గుఱ్ఱములు, ఏనుగులు, గోవులు, నగలు మున్నగు పలురకములగు ధనములు సంతృప్తిముందెంత మాత్రమును నిలువజాలవు.

* * *

కొలదివారలు కొంటెతనమునకు గడంగినను ఉదారహృదయులు వారలను క్షమించవలయును. భృగుడు తన కాలితో తన్నినందులకు విష్ణువున కందువలన చిన్నతనము రాలేదు.

* * *

దయారసమున్నచోట నైతికవర్తన ముండును. ఆసగలచోట దుష్టత్వముండును. ఆగ్రహమున్నచోట మృత్యువుండును. క్షమింపగల సుగుణవర్తనముగల చోట భగవంతుండును.

* * *

మంచిచెడ్డలను ఒకదానినుండి యింకొకదానిని విడదీయగలశక్తిలేనంతకాలము మనయుద్దేశము నెరవేరజాలదు; అట్టి పరిస్థితులలో మహాసాగరమగు నీప్రపంచమును దాటుట కష్టము. అనుభవముగల జ్ఞానులందరును యీయంశమును తెలిపియున్నారని కబీరు చెప్పుచున్నాడు.

* * *

సక్రమమగు శాంతమార్గముల లభించునదంతయు మధురముగనుండును. దెబ్బలాడుటవలన లభించునదంతయు నింబపత్రములకువలె చేదుగనుండును.

* * *

సత్యమునుమించిన ధర్మము లేదు. అసత్యమునుమించిన పాతకము లేదు. సత్యమున్నచోటుననే భగవంతుడా వాసమేర్పరచుకొనును.

* * *

నీవు సత్యము నారాధించు దుకాణదారుడవైయైనచో నీ విక్రయశాలలోనిలో భాగమునగల మలినమునంతటిని తుడిచి పారవేయుము.

* * *

శిరమును నున్నగ గొరిగించుటవలన భగవత్సందర్శనమెయగుచో ప్రపంచమందందరును ఆపనినిచేయుదురు. ఈ బాహ్యాడంబరములవలన స్వర్గములభింపదు.

* * *

పరిమళయుతమై అనేకవిధముల మానవలోకమున కుపకరించుచున్న గంధపు మ్రానున కంటిపెట్టుకొనియున్నను సర్పము తన విషమును గోలుపోయి నిరపాయకరమగుచుండుట లేదు. ఆ విషమట్లునే వృద్ధిపొందుచున్నది.

సజ్జనసాంగత్యము యితరులయొక్క హృదయములందలి కలతలను బాపును. దుష్టులసాంగత్యము కష్టములకు కారణమగును.

* * *

రెక్కలుగల పక్షివలె మనస్సు యెటకుబడిన నటకు పరుగిడుటకు సిద్ధమగుచుండును. నీసహవాసము ననుసరించియే ఫలముండును.

* * *

ప్రతి అరణ్యమందునను చందనవృక్షముండదు; ప్రతిసైనికదళమందును నిజమగు సైనికుడుండడు; ప్రతిసముద్రమందునను ముత్తియములుండబోవు; అట్టులే ప్రపంచమందన్నిచోటులను సాధువులుండబోరు.

* * *

సాధుపుంగవుడందరితోడను కలయుచుండును; యేరికిగాని ఆతడపకారమొనరింపడు. ఆతడు అనుభవమువలన నేర్పడిన నిశ్చితాభిప్రాయములను మార్చుకొనడు. అదియే సాధుపుంగవుని సద్వర్తనామార్గము.

* * *

సాధుపుంగవుడు నీయొక్క నైతికసద్వర్తనమునే గమనించునుగాని నీ ధనమునుచూచి గౌరవించడు. ప్రపంచమున సంచారమొనరించుచు ధనమునకై ఆసించుచుండు నాతడు సాధువెన్నటికిని కాజాలడు.

దుష్టవాక్కును మించిన చెడుగునే రొండులేదు. దుష్టవాక్కు అన్నిపదార్థములను భస్మీభూత మొనరించును. జాలితోకూడుకొనిన సద్వాక్యము వర్షపాతమువలె ప్రపంచమునకు హాయినిచ్చును.

* § *

నేను హిందువుడనుకాను; మహమ్మదీయుడను కాను. పంచభూతాత్మకమగు నొక ఆటవస్తువును నేను.

* * *

హేదైవమా, నాకును నాకుటుంబమునకును అవసరమగునంతయే ప్రసాదింపుము. నాక్షుత్తునుమాత్ర ముపశమింపజేసి సాధుసత్తముని సత్కరించుటకుతగినంత ప్రసాదింపుము అదినాకానందము నొసంగును.

* * *

ఓ హృదయమా శాంతము వహింపుము. ఓపిక గలిగియుండుము. నీకువలయు ప్రతిపదార్థమును సరియగు సమయమున రాగలదు. తోటమాలి ప్రతిదినమును మొక్కలకు నీళ్లుపోయును కాని ఫలఋతువునందే ఆ మొక్కలు ఫలముల నొసగును.

* * *

జననమొందినందులకు ప్రతిమానవుడును బాధ ననుభవింపవలయును. జ్ఞాని తనబుద్ధివికాసమందుండి బాధను సహజముగ భరించును. బుద్ధిహీనుడు బాధను దుఃఖముతో అనుభవించును.

గృహదీపిక.

# బాలపాపచిన్నెలు.

(డాక్టర్. ఎస్. శేషగిరిరావు, ఎల్. ఐ. ఎం.)

బాలపాప చిన్నెలు కానుపించు సమయమున రేచనము చేయించుట సద్యఃఫలకారి. సంజ్ఞానా నమైనచో శొంఠిరసముగాని అల్లపురసముకాని , 6 బొట్లుగా నాసికారంధ్రములయందుంచిన గిన సంజ్ఞతక్షణముకలుగును. నీరుల్లి రసము నుప యోగించుచో సంజ్ఞావస్థకలుగగలదు.

రేచనమగుటకు ప్రక్రియలు.—ఇందులకు రసభస్మము ఆముదముకలిపిగాని వేరుగాగాని యివ్వవలయును. పచ్చి లేక యెండిన సదాప ఆకురసముతో తేలికకషాయముకాచి ఆసనము వెంటవస్తి (పిచ్చికారీ) చేసినచో బిడ్డల అజీర్ణ మువలనకలిగిన యీడ్పులను మాన్పును. పొట్ట మీద కాపడమిచ్చినచో ఉపయోగపడగలదు.

కిత్స.—పొగాకు నమలి కండ్లలో ఉమ్మివేసిన మానును.

ఇంగువ, విడంగము, కురాసానీవము, వేప విత్తులు, వెల్లుల్లి యిత్యాదు లుపయోగించి మాత్రలుచేసి వాడుచో గుణములుకలుగును.

4 మొదలు 10 గ్రెయినులవరకు కసివింద గింజలను ఒకతులము పాలతోనూరి వడియగట్టి ఆ రసమును దినమునకొకమారు యిచ్చుచో గుణముగలదు.

కుంకుమపువ్వుతోచేసిన షరబత్ వలన యీ రోగము నివారణకాగలదు. మూర్కొండాకు రసమును కండ్లలోనిగాని ముక్కులలోగాని పిండినచో బాలపాపచిన్నలు నివృత్తించును.

కానుగువిత్తనములు, దిరిశెనగింజలు అరగ దీసి అంజనము వేయుచో గుణమిచ్చును.

స్తన్యదోషమువలన కూడ యీ రోగము వచ్చుటగలదుగాన జాగరూకత వహింపవలయును. స్తన్యదోషమువలన బాలపాపచిన్నెలువచ్చుచో ద్రాక్షపండ్లరసమును చెంచా మోతాదువంతున ఉదయము, రాత్రిపూటల నొసగుచో గుణముండును. మలబద్ధకమువలన కలుగు నీదోషమునుకూడ యీరసము తొలగింపగలదు.

బాలపాపచిన్నెలువచ్చు సమయమున పాశ్చాత్యవైద్యులు క్లోరోఫారము, వేడినీటిస్నానము, తలమీద మంచుప్రయోగము, ఆసనమార్గమున చిన్నమోతాదుల క్లోరల్ ప్రయోగము, వీటి మూలమున నివారింతురు. రోగికి గ్రేపాడరు లేక కాలమిల్ యిచ్చెదరు. సెలైన్ లాక్సెటివుస్ బ్రొమైడ్ మితమగు మోతాదులు ఒకవారము దినములిచ్చెదరు.

———o———

లలితకళాశాలలయందు విద్యలబడయు బాలికలు బాలురకన్న యెక్కువ చాకచాక్యమును చూపగలుగుచున్నారని నిర్ణయింపబడినది.

# నమ్మిన నమ్ముడు, లేకున్న లేదు.

ఇరువదివత్సరములుదాటిన ప్రతివ్యక్తియు దినమునకు 35 పౌనుల గాలిని లోనికి పీల్చుచుండును.

* * *

ప్రపంచజ్ఞానమున కొక ప్రత్యేకపు డిగ్రీ లివర్‌పూల్ విశ్వకళాపరిషత్తునం దేర్పాటుచేయబడినది.

* * *

గతవత్సరము ఇంగ్లాండులో జన్మించిన ప్రతి వెయ్యిమంది బాలికలకును 1045 మంది బాలురవంతున జన్మించియున్నారు.

* * *

నౌకాసైనికులు జీవించినంత యెక్కువకాలము సాధారణసైనికులు జీవించుట లేదు.

* * *

గత ప్రపంచయుద్ధములో మొత్తము 7,000,000మంది స్త్రీపురుషులు పాల్గొనియున్నారు. వీరిలో 4,500,000 మంది నేటికి జీవించుచున్నారు. మిగిలినవారు మరణించిరి.

* * *

అమెరికాసంయుక్తపరగణాలలో పిల్లులు చాల యెక్కువగ పెంపబడుచున్నవి. మొత్తము పరగణాలలో 120,000,000 పిల్లులున్నవి. వీటిలో 7,000,000 పిల్లులున్యూయార్కునందే పెంచబడుచున్నవి.

* * *

అమెరికాలో స్త్రీల పెదవులరంగు తరచుమారుచుండుట మామూలైనది. ఒకస్త్రీ దాక్షారసపురంగుగల గౌనుధరించిన అట్టిరంగునే పెదవులకు పట్టించుకొనుచున్నది.

* * *

ఈజిప్టుదేశములో బాల్యవివాహపద్ధతి కలదు. పదివత్సరముల వయస్సుగలభర్తలు 152 మందియు, భార్యలు 687 మందియు కలరు. ఈ బాలికలలో 60 మంది వితంతువులున్నారు.

* * *

రంగూనునందలి ఆంధ్ర కార్మికులు ఆంధ్రరాష్ట్రమందలి తమ బంధువర్గమునకు ఉత్తరములు లేఖకునిచే వ్రాయించెదరు. ఈ ఉత్తరములు వ్రాయు నాతడు దినమునకు అథమ మొకటి రెండు రూపాయలు గడించుచుండును.

నేటికిని బార్సిలోనా నగరమున విద్యాగంధము లేని యువకుల కోర్కెమీాద ప్రేమలేఖలను కొంత ధనమునకు వ్రాయులేఖకులున్నారు.

గడచినయేఁడాది ఇంగ్లాండు వేల్సులలో జరిగిన 315,100 వివాహములలో సమాన వయస్సుగల దంపతులజంట లైదేకలవు.

* * *

స్త్రీపురుషులు కలసి సముద్రతీరములందు ఉత్సాహవంతముగ కలసి స్నానమాడుట పాశ్చాత్యదేశములందు విపరీతముగ పెరిగిపోవుచున్నకారణమున చాల దేశముల మతగురువులీపద్ధతి యెంతమాత్రము బాగుగలేదని నిరశించియున్నారు.

* * *

లండను నగరములో ప్రతివత్సరము 4,475 వివాహవిచ్ఛేదపుకేసులు న్యాయస్థానములందు విచారింపబడుచున్నవి.

* * *

లండను నగరములోనగల ఒక పెద్ద చేపలమార్కెటు వెయ్యివత్సరములనుండి ఒక్కదినమేనియు ఆపబడకుండ సాగింపబడుచున్నది.

* * *

తేనెపట్టునందలి ముఖ్యజీవియగు రాణియీగ తన ఐదువత్సరముల జీవితములో 1,500,000 గ్రుడ్లుపెట్టును.

* * *

కాలిఫోర్నియాయందుగల ఒకదూడకు ముందరికాళ్లులేవు. ఆ దూడ తన వెనుకటి కాళ్లతోనే మనుష్యునకువలె నడచుచుండును. ఈదూడ అనేకతమాషాలు చేయుచుండుకారణమున అనేకమంది దానిని చూచుటకు వచ్చుచుందురు.

లండను నగరమందలి జనసంఖ్యకన్న ఆనగరమందలి ఎలుకలసంఖ్య యెక్కువగ నున్నది.

* * *

ఒక్కొక్క తేనెపట్టులో 2000 మొదలు 50,000 వరకు తేనెటీగలుండును.

* * *

బ్రెజీల్ దేశములో కాఫీగింజలపంట యెక్కువగనున్నకారణమునను ధరలుపడిపోయినందునను కాఫీగింజలను యింజనులందు బొగ్గుకుమారుగా ఉపయోగించుచున్నారు.

* * *

పచ్చలుధరించుచో కనులశక్తి యెక్కువకాగలదని యెరింగియే పూర్వులు పచ్చలకంతటి ప్రాముఖ్యత యొసంగియున్నారు.

* * *

గృహకృత్యనిర్వాహణమునకు సంబంధించిన విద్యలను బాలికలకు కరపుటకు లండనునగరములో 8 ప్రత్యేకపాఠశాలలు కలవు. ఈ పాఠశాలలందు తరిబియతునందు బాలికలు యింటి వ్యవహారములను చాల చతురతతో నిర్వహింపగలుగుచున్నారు.

* * *

వివిధప్రాంతములనుండి లండనునగరమునకు వచ్చెడి తంతివార్తలను ఆయా చిరునామాదారుల కందజేయుటకుగాను ఒక లండనునగరములోనే 17,000 టెలీగ్రాపు బంట్రోతు లున్నారు.

# మంగలి కత్తిమీద లైసెన్సు.

(వనవిహారి.)

※

ప్రపంచంయొక్క ఆర్థికపరిస్థితులు చాలా తల్లక్రిందులైపోయిన యీదినాలలో ఆయాదేశాల ప్రభుత్వనిర్వహణం మహా కష్టంగావుంది. ఇదివరకు ప్రారంభించి కొంతవరకు సాగించిన ప్రాజక్టులు వగయిరాలను ఆపవలసివచ్చింది. ఆతరవాత చిన్న ఉద్యోగస్థులు మొదలు వేలకొలది జీతాలు పుచ్చుకునే ఉద్యోగులవరకు గల అందరిజీతాలలో కొంత కత్తిరింపు చెయ్యవలసివచ్చింది. అంతటితో ఆగలేదు. రెట్రెంచిమెంటుపేర కొంతమందిని ప్రతికార్యాలయమునుంచీ త్రోసివెయ్యవలసి వచ్చింది. ఇందుకుతోడు కల్లుసారాయి వగైరా పదార్థాల అమ్మకము తగ్గించాలన్న ఆందోళన శాసనసభలలోవుంది. దేశంలో సంస్కారులప్రచారం యెక్కువగా వుంది. ఆయాశాసనసభలలో చర్చాసమయాలలో ప్రజాప్రతినిధులు వేసే ప్రశ్నలకు సమాధానంగా రివిన్యూసభ్యులు "అయ్యా, మద్యపాన నిషేదప్రచారము మేము వద్దనడములేదు, అదికావాలని మేముకూడా వొప్పుకొంటూవున్నాము, కాని ఒక్కమారుగా కల్లుపాటలు నిలుపడమంటే ప్రభుత్వనిర్వహణానికి కావలసిన ధనంలేదు. అందువల్ల మీరు యితరమార్గాల ననుసరించి ప్రభుత్వానికి ఆదాయము యేర్పడేటట్టన్నా చేయండి, లేదా, యే యిరవై యేళ్లకో యిరవైయైదేళ్లకో క్రమంగా కల్లుపాటలు లేకుండా చెయ్యమనన్నా అనండి, అంతేగాని పూర్తిగా వెంటనే అమెరికాకు వలె హిందూదేశాన్ని (Dry) చేసివెయ్యమంటే లాభంలేదు" అంటూ అనేకమారులు చెపుతూవచ్చారు.

ఈవిషయం నాకు ఒకపెద్దసమస్య అయింది. కల్లుపాటలు తగ్గితే కల్లుదుకాణాలు తగ్గుతవి. కల్లుదుకాణాలు తగ్గితే గ్రామజీవనం చక్కబడుతుంది. అందుకు యేదన్నా ఉపాయం ఆలోచించాలని పూనుకున్నా. అందుకుతోడు యింతలో ప్రభుత్వానికి ఆర్థికదురవస్థ వచ్చింది. ఈసమయంలో మనంయేదన్నా సలహాయిస్తే నిజంగా యెంతన్నా కృతజ్ఞతచూపుతారన్న వూహకలిగింది.

అందువల్ల నేను యితరపనులు కట్టివేసి సాయంత్రము అవడముతోనే—మా యింటగల అరడజనుమంది పిల్లల అల్లరి మినహాయిస్తే అంతరాయములేని నిశ్శబ్దనిధియైన—మా యింటి వెనుకదొడ్డిలో నిద్రకన్నుచెట్టుక్రింద మంచంవేసుకుని అదే ఆలోచిస్తూవుండడము మొదలుబెట్టాను. మాఆవిడకు మహా వోపికలెండి 'టీ' కప్పులు అందియ్యడమంటే—కప్పు తరవాత కప్పు నింపుతూవుంటే—నేను వంపివేస్తూవుంటే ఆలోచనలు పరుగులెత్తుతూవుంటే దినాలు, వారాలు, రాత్రులు గడచిపోయేవి. అతీలేదు, గతీలేదు, ముక్తీలేదు, మోక్షంలేదు.—నిజం చెప్పడానికి సిగ్గెందుకులెండి,—యేళ్లుకూడా గడచిపోయాయి. ౧౯౧౭ మొదలు ౧౯౩౧ డిశెంబరు ౩౧వ తేదీ రాత్రివరకు ఆలోచిస్తూవచ్చాను.

ఆఖరుకు నాకు, నా ధర్మపత్నికి విసుగెత్తింది. కాని మాయిద్దరిలో ఒకభేదముంది—నేను పైకి చెప్పలేదు, ఆవిడ చెప్పేసింది. ఒకనాడు 'టీ' కప్పు అందిస్తూ "ఏమండీ, యిలాగు మీరుప్రతిరాత్రీ యీచెట్టుక్రింద కూచోని మంచముమీదనుండి, పడకకుర్చీమీదకు, పడకకుర్చీమీదనుండి పచారీ చెయ్యడానికీ మారుతూ, లేస్తూ కాలంగడపుతూ వుండడము, నేను 'టీ' కప్పులు అందిస్తూవుండడమే కనబడుతూవుందికాని యేమిన్నీ తేలలేదు. ఇందుకు ఫలితంగా ఏమిన్నీ నాకళ్లతో చూడలేదుసరేగదా, 'మీరు యేమాలోచిస్తున్నారండీ' అని అడిగితే 'యివన్నీ పెద్దవిషయాలు నీకు యేమర్థమౌతవి అంటూనే వచ్చారుకాని ఒక్కనాడన్నా చెప్పారుకాదుకదా! మీఆలోచనకు ఫలితంగా ఒక్కవిషయంమాత్రం నాకు కనబడుతుంది. మీ తలమాత్రం పూర్తిగా ముగ్గుబుట్టగా నెరసిపోయింది. అందువల్ల మనలనిద్దరినీ మనవాళ్లంతా 'ముసిలిమగడు, పడుచుపెళ్లాము'ని హేళనచేస్తున్నారు, ఇంకనన్నా వదలివేయుదురు బ్రతిమాలుకొంటాను' అంది.

మా ఆవిడ యిచ్చిన ఆచిన్న ఉపన్యాసంతో 'టీ' కప్పుపట్టిన ఆచెయ్యి ఆలాగే వుండిపోయింది. మనసు చచ్చిపోయినట్లనిపించింది, చిన్ననవ్వు సాగిస్తూవున్న మా ఆవిడముఖాన్ని చూడలేకపోయాను నేను. కాని, యేంచెయ్యడం? ఆవిడ చెప్పినదానిలో అర్థముంది. చుట్టాల వేళాకోళమేగాక బయటకువెళ్తే స్నేహితులంతా ఏమోయ్ (Young philosopher) అని కొందరూ, (My dear Grandfather) అని కొందరూ యీవిధంగా అంటున్నారుకాని, నేనువాటిని సరిగా గమనిస్తూ

వుండలేదు యింతవరకూ, అసలువిషయాన్ని నా అర్థాంగి విడమర్చి చెప్పేసరికల్లా నాకు వాళ్ల హేళన అర్థమయింది.

తన ఉపన్యాసంవల్ల నాలోకలిగిన మార్పును మా దేవిగారు అర్థంచేసుకున్నారు, నేను చిన్నబోయానని గ్రహించిన ఆమె 'అయ్యో, యింతకష్టపడతారని ఆలోచించకుండా యెరుగకుండా అన్నానే, ఏమిటి' అని తన్ను తానే దూషించుకుంది పాపం. ఆమె అమాయికమైన ఆందోళనచూచి నేనువిచారపడి 'పరవాలేదులే వెర్రిపిల్లా' అంటూ బుగ్గమీద గిలిగింతలుపెట్టి టీకప్పును నోటిదగ్గరుంచి ఒకగుక్కలో పూదేశాను. నేను లేని విలాసాన్ని తెచ్చుకున్నా మా దేవిగారి చిన్నపోయిన ముఖంమాత్రం తేరలేదు. పిల్లాడు యేడుస్తున్నాడంటూ ఆమెలేచి వెళ్లిపోయింది యింట్లోకి.

ఇంక పడకకుర్చీమీద కూచుని నాఆలోచనకు సంబంధించిన మంచిచెడ్డలాలోచించా. ప్రభుత్వానికి ప్రజలకు సహాయంచేసే తలంపుతో ఒక ఉపాయంకోసం ఆలోచించాను. ఏళ్లు గడచాయి, కాని నాబుర్రకు యేమిన్నీ తగలలేదు. ఇంక తల నెరసిపోయింది, స్నేహితులు బంధువులు నన్ను వెర్రివాడినిగా తలవడానికి ప్రారంభిస్తున్నారు; యింతే కడకు తేలింది. ఇంక యీ నాటినుండి వదులుకొనడమే మేలనుకొని పూరుకున్నా. నాటిరాత్రి పిల్లలతో కూచుని హాయిగా కబుర్లుచెప్పతూ భోజనంచేశా.

కాని ఏళ్లతరబడి అలవాటైనపద్ధతి ఒకమారుగా పోవాలంటే అవుతుందా? ప్రతిరోజు సాయంత్రమయ్యేసరికల్లా దొడ్డిలోకివెళ్లి, 'మంచంవెయ్యలేదేమ'ని మా ఆవిడ నడగడము, నాహారపాటు వెంటనేగ్రహించి 'యేమిలేదులే, పాడుఅలవాటు పొమ్మంటేపోద'ని నన్ను నేనే తిట్టుకొంటూవుండడము మామూలయిపోయింది. కాని పదిహేనురోజులకు యీ'తెగులు' వదిలింది. సంతోషించా.

ఇప్పటి సాయంకాలపు కార్యక్రమం పూర్తిగా మారిపోయింది. 4 గంటలకు 'టీ' త్రాగడము మా దేవిగారు, నేను, పిల్లలు అంతాబయల్దేరి సాయంత్రము గాలి షికారు వెళ్లడము. రాత్రి భోజనానంతరం నేను పడకకుర్చీమీద కూచుని వుండగా మాఆవిడ దైనిక పత్రికలోనివార్తలు చదువుతూవుండడము ఆయా విషయాలమీద యిద్దరము చర్చిస్తూవుండడము—'యీవిధంగా దినాలు కులాసాగడవుతూవున్నాము. ఒకనాడు మామూలుగా మా దేవిగారు పత్రికచదువుతూ

“ఏమండోయ్, విన్నారా—యీవింతవార్త విశాఖపట్నంలోని మంగలిషాపుల మీద లైసెన్సువేయడమట, అందువల్ల వచ్చేటటువంటి ముఫ్ఫైరూపాయల ఆదాయాన్ని మునిసిపాలిటీయును, తాలూకాబోర్డున్ను పంచుకోవడమూనట;—ఈవిషయాన్ని పురపాలకాధ్యక్షులమొదట గవర్నమెంటునిబంధనల ఆధారాన్ని ఉపపాదన చేయగా సభ్యులంతా తీవ్రంగా వాదించారు చాలా బాగావుంది, యీవాదన!’’ అంది ఆవార్తయొక్క సారాంశం చెప్పి—

నేను ఆమెచెప్పింది విన్నాకాని సమాధానం యివ్వలేదు. నామెదడు పనిచేయనారంభించింది. “ఏమలా ఆలోచిస్తున్నారు,’’ అందినవ్వుతూ మాదివాణంవారు.

అమ్మయ్యా! “యీనాటికి తట్టింది యీయాలోచన!’’ అంటూ వాల్చినశరీరాన్ని లేవనెత్తి “ఏదీ వెంటనే కలమూ కాగితము పట్టుకరా, మంచి వుద్దేశం వచ్చింది’’ అన్నాను. మాఆవిడకు అర్థంకాలేదు. కాని యేమితట్టిందో అంటూ లేచివెళ్లి యిన్నికాగితాలు, ఊటకలము పట్టుకవచ్చి యెదట చిన్న బల్లవేసిపెట్టింది. నేను ఆలోచనలోపడితే యింక యేమిన్నీ మాటలాడనని యెరిగిన ఆమె పత్రికవార్తలు లోలోన చదువుకొని వెళ్లి పడుకుంది.

నేను బ్రహ్మాండంగా ఆలోచించాను. “‘Dhermos’ flask’’ లోని టీనీళ్లు రెండుకప్పులు వంపుకొని, ముందుగా సూక్ష్మంగా వ్రాసుకున్నా కాగితముమీద.

నాకీఉద్దండమైన ఊహ పుట్టడానికి విశాఖపట్నపు పురపాలక సంఘమువారియొక్క చర్చయే కారణమవడమువల్ల నేను ముందువ్రాయబోయే గ్రంథపీఠికలో ఆ సంఘానికి న్యాయతః అందజేయవలసిన కృతజ్ఞతను పేర్కొంటాను. క్షురకర్మశాలలు (offensive and dangerous trade) ఉపద్రవకరమైన వ్యాపారములుండే ప్రదేశాలక్రిందకు చట్టప్రకారమువస్తవికాబట్టి వాటిమీద లైసెన్సు విధించవలసిందె. కాని పురపాలకసంఘం ఆచట్టంలో కొన్నిసంస్కరణలు సూచిస్తూ క్షురకర్మశాలలమీద లైసెన్సువెయ్యనవసరంలేదని తీర్మానించారు. నాకిదేమీ నచ్చలేదు. ముందుయేడాది వోట్లకు ఆసించి యీసభ్యులు యిలాగుచేశారేగాని ప్రపంచాన్నంతా అట్టుడికినట్టుగా ఆవిర్లెత్తిస్తూవున్న యీదినాలలో ప్రభుత్వానికి సంక్రమించిన యీ ఆర్థికదుస్థితిని తొలగించవలసిన అవసరమున్నదని ఆలోచించి యెంతమాత్రమున్ను చెయ్యలేదనిమాత్రం నేను బల్లగ్రుద్ది చెప్పగలను. పన్నులమూలకంగావచ్చే

ఆదాయాలు తగ్గడముచేత, ఖర్చులు యెక్కువఅవడమువల్ల అప్పులపాలౌతూవున్న పురపాలకసంఘాలు ఓ, న, మః లవంటి యీ ఎలిమెంటరీవిషయాలనే గమనించ కుండావుండడము నాకాశ్చర్యం కలిగిస్తూవుంది.

పురపాలకసంఘాలను, క్షురకర్మమందిరాలను వదలి యింకా వొకఅడుగు ముందుకువేశామంటే యేదేశంలోని ప్రభుత్వానికన్నా బోలెడంత ఆదాయం.— అలాగంటే ఆయుధచట్టముగల దేశాలగురించే నేను మాటాడుతూవున్నానని మాత్రం అనుకోండి. కత్తి, ఒకఆయుధం, ఖడ్గం వొకఆయుధం. కత్తిక్రిందకే మంగలి కత్తికూడా వస్తుంది. పండ్లు, పెన్సిళ్లు వగైరాకోసం వుపయోగపడే కత్తులు, చాకులు నాదృష్టిలో నిరపాయకరమైనవి. ఇంక మంగలికత్తులన్నారా, అవి అపాయ కరమైనవి. ఇలాగు నిర్ణయించడానికి నాకు తగిన ఆధారములున్నాయి. యుద్ధం లోకి మహాయోధుడు పట్టుకొనివెళ్లి వందలకొలదిగావున్న శత్రుసేనలను ముక్క ముక్కలుగా నరుకుటలో వుపయోగింపబడే కత్తికి యెంతవాడి వుంటుందో అంత కన్నా యెక్కువవాడి, దారు,మంగలకత్తికి వుంది. ఇంక యెటుచూచినా మనకంద రకు కనుపించే భేదం—బయల్దేరే వ్యతిరేకాభిప్రాయమును ఆకారముకును, పరి మాణమునకును సంబంధించిందై వుంది. దైనికపత్రికలకు అలవాటుపడేవాళ్లకు యీ మంగలికత్తుల సహాయాన్ని తరుచు జరుగుతూవున్నటువంటి దారుణాలు తెలియనే తెలుస్తవి. ఐనా అవసరమైన సమయాలలో మనవాళ్లు బహుపరాకు చిత్తగించడము మామూలేగా,—అందువల్ల కొన్ని యిక్కడ వ్రాస్తాను. ఒకడు భార్య తప్పుచేసి నందుకు ఆమెమీద మండిపడి మంగలికత్తితో ముక్కు కోసివేశాడు. ఒకవర్తకుడు వ్యాపారంలో విపరీతంగా నష్టపడి గర్భవతియైన భార్యకంఠం కోసి సుఖనిద్రలో వున్న మూడేళ్ల కనుగందు కంఠంకోసి ఆకత్తితోనే తనకంఠం కోసుకొనప్రయ త్నించాడు. న్యూయార్కు మొదలైన పెద్దపెద్దనగరాలలో అనేకమంది యువకులు ఆత్మహత్య చేసుకొనడానికి యీమంగలికత్తినే ఉపయోగిస్తున్నట్టుగా అనేకమారులు విన్నాం. అటువంటి సమయంలో మంగలికత్తి అపాయకరమైన ఆయుధంకాదని యెలాగు వాదించగలరు? అందువల్ల మంగలికత్తిని ఆయుధచట్టంక్రిందకు తీసుకు రావచ్చు.

ఇంక ఒకటి రెండు రూపాయలు ఖరీదుచేసే యీమంగలికత్తి దేశదేశాల ఆర్థిక దుస్థితిని యెలాగు తొలగించగలదు అని మీరు సందేహ పడవచ్చు.

కాని ఈ మంగలి కత్తి మూలకంగా రాబట్టగల ఆదాయం అపారమని నేను ఋజువు చేస్తా. ఎక్కడనో కొందరు సన్యాసులను మినహాయించి మిగిలిన ప్రపంచములోని పురుషులంతా నున్నని గడ్డాలతో వుండడం అవసరంగా తలుస్తూ మూడు మూడు రోజులకు గడ్డాలు గొరిగింపు కొంటూవున్నారు. సన్యాసులును మనలోని ఛాందసులును తలనుకూడా నున్నగా గీయించి గవ్వమెరుగు పెట్టించడము రివాజు. బాహాటంగా అంటున్నానని మాత్రం ఆగ్రహపడకండి మన ఛాందసులు పూర్వసువాసినుల తలలు బోడి చేయిస్తున్నారు; యిందుకు మంగలికత్తి శరణ్యం. ఈ కారణంచేత యించుమించుగా ప్రపంచంలోని మూడు వంతుల జనంలో రెండు వంతులమందికి మంగలికత్తి మూడు మూడు రోజులకు వుపయోగమవుతూవుంది. అవసరమెక్కువ అయినకొలది క్షురకర్మశాలలు యెక్కువ అవడమేగాక కత్తులు చేసే కంపెనీలు, స్వంతంగా గడ్డాలు చేసుకొనేవాళ్లు యెక్కువ అయారు. అందువల్ల ఒక యింట నలువురు పురుషులున్నారంటే నాలుగు మంగలి కత్తులున్నాయన్నమాటే. ఒక మన దేశంలో గల 35 కోట్ల జనంలో 18 కోట్ల స్త్రీలున్నారని తీసుకున్నప్పటికి పదిహేడు కోట్ల పురుషులున్నట్లు తేలుతుంది. ఈ పదిహేడు కోట్లలో క్షురకర్మ—శాలల్లో డజనుల కొలదిగా వుండే కత్తులు లెక్కకు తీసుకోకున్నా—ఐదు కోట్ల జనసంఖ్య వద్ద కత్తులు లేవని తీసుకున్నా—పదికోట్ల పురుషుల వద్ద మనిషికి ఒకమంగలి కత్తి వంతున అధమం పదికోట్ల మంగలికత్తులన్నా వుంటవి. ఈ పది కోట్ల మంగలి కత్తులమీదను ఉపద్రవకరమగు ఆయుధ చట్టముక్రింద లైసెన్సు వేసి ఒక యేడాదికి కత్తి ఒకటికి ఒక రూపాయివంతున పన్నువేస్తే యేడాదికి ప్రభుత్వానికి పది కోట్ల రూపాయిలు సునాయాసంగా వస్తవి. ఇంతే కాదు నాలెక్క బట్టి 25 కోట్ల రూపాయిలు ఒక మంగలి కత్తుల లైసెన్సు ఫీజుల క్రిందనే ప్రభుత్వానికి రాగలవు, యెలానంటారా, అనేకమందివద్ద రెండు మూడు కత్తులు వుంటవి. ఆవిధంగా చూస్తే నేను వేసిన మొత్తం సునాయాసంగా వస్తుంది.

ఇంక యీ శాసనసంబంధమైన సవరణ శాసనంచేసి అమలులోనికి తీసుకురావడములో యేమాత్రము కష్టమున్ను ఉండదనీ, కత్తులసంఖ్య తగ్గదని నాఅభిప్రాయం. ఎలా నంటారా, చెప్తాం వినండి. రామచంద్రుడు వున్నాడు; ఆయన వారానికి మూడు మారులు గడ్డం గీయించుకుంటాడు; క్షురకర్మశాలకు వెళ్లితే తడవకు రెండ

ణాలు వంతున వారానికి 6 అణాలు వదల్చుకోవాలి. యీ లెక్క బట్టి నెలకు రు. 1-8-0, యేడాది, 18 రూపాయిలు ఒక గడ్డం క్రిందనే ఖర్చవుతుంది. ఇంక రెండు రూపాయిలు పెట్టి మంచి కత్తి కొని దానికిగాను ఒక రూపాయి చెల్లించి లైసెన్సు పుచ్చుకుంటే ఏడాదికి 18 రూపాయిల వుపద్రవపు ఖర్చుతో అయ్యేటటువంటిపని మూడు రూపాయిలతో యెత్తిపోతుంది. యింకొక కత్తి కొనుక్కుంటే మొత్తం 6 రూపాయలతో యెత్తిపోతుంది. ఎలాచూచినా 12 రూపాయిల లాభం కనబడుతుంది.

ఈ మార్పువల్ల దేశంలో అల్లరిపుడుతుందని కొందరు భయపడవచ్చు. ఏ దేశంలోగాని క్రొత్తగా యెంతటి మంచి విషయమన్నా సరే వస్తే యింక కొంత అలజడి బయల్దేరుతుంది, కొంతమంది తీవ్రవిమర్శనలు, ఖండనలు సాగిస్తారు. బహిరంగ సభలంటూ జరిపి, వ్యతిరేకంగా తీర్మానిస్తారు కొంతమంది. వాళ్ల వాళ్ల పుట్టి మునిగిపోయినట్టు తన్నుకుంటారు. కొన్నిపత్రికలు బయల్దేరతాయి. కొన్ని క్రొత్తనిధులు ప్రారంభమవుతవి. ఏమైనా యీ గాలిదుమారమంతా తాత్కాలికోద్రేకమేగాని నిలచివుండదు. మొదట యీ నిబంధనకువ్యతిరేకంగా వున్నవాళ్లంతా క్రమేణా అనుకూలంగామారుతారు. అంతామళ్లీ మామూలు అయిపోతుంది. ప్రభుత్వానికి చక్కని ఆదాయంమేర్పడుతుంది.

ఇదండి నాయోచన. యింతటిమంచి ఆలోచన కలిగినందుకు బెర్నార్డుషాకు వలె యింకనన్ను నేనే అభినందిచుకొని నావలెనే దేశంయొక్క మేలుకోరేటటువంటి వాళ్లంతా నామీద కురిపించనున్న అభినందనశరపరంపరలకు యెదురు చూడడములో తప్పేమీలేదు. బంధుమిత్రులుయిప్పుడు అకాలాన్ని నెరసిన నాతలంవెంట్రుకలను చూచి వెక్కిరించినా యింక లెక్క చేసేదెవరు?

ఈ వ్యాసాన్ని ముగించేముందు ఆంధ్రమహాశయుల కొక్కమనవి. నేను నిర్ణయించిన యీ క్రొత్తఆదాయపు విధానానికి యేమన్నా చేర్పవలసిన విషయాలున్నా, లేక యింకా యితర సలహాలున్నవుంటే వాటిని నాకు దయతో తెలియజేస్తే నేను వారందరికి అభివాదములు చేస్తాను.

## పాఠకుల ప్రశ్నలు-సంపాదకుని సమాధానములు

"గుల్‌షబ్" విశాఖపట్నం:—మావారికి తేనీరు పానీయమంటే విపరీతమైన అభిలాష; దినానికి అధమం పది పదిహేను మారులన్నా కావాలి. 'టీ' త్రాగినప్పుడల్లా 'టీ' చేసేపద్ధతి తెలియదంటారు. 'టీ' చేసే సరియైనపద్ధతి చెప్పగలరా?

టీపానీయము మితముతప్పినచో శరీరమునకు చెడుగొనరించును. అందునను దానిని తయారుచేయు పద్ధతి సరిగలేకున్న మరింత అపాయముకలదు. తేనీరుచేయుటకు రాగి, యిత్తడి, అల్యూమినియము పాత్రలెన్నంటికిని ఉపయోగింపరాదు. అందులకై పింగాణీ టీపాత్ర ఉపయోగించవలయును. వలయునంత మంచినీటిని టీకెటిక్‌లో వేసి ఒకటి రెండుపొంగులువచ్చువరకు మరుగనియ్యవలయును. తరువాత కప్పుటీకి ఒక చిన్నచెంచా మంచితేయాకును యింకొక పింగాణీపాత్రయందువైచి దానిమీద కాగిన నీటినిపోసి మూడు నిముసములు మూతయుంచవలయును. అనంతరము ఆ కషాయమును పింగాణీ పాత్రలోనికిగాని కప్పులోనికిగాని వడియకట్టి పంచదారయు కప్పునకు మూడు చెంచాలపాలవంతున పాలను కలుపవలయును. ఈవిధమున చేసెడి 'టీ' చాల రుచికరముగనుండును.

"భూపాల" కర్నూలు:—నావృద్ధ తలిదండ్రులు నా వివాహ ప్రయత్నములను వడివడిగా చేయుచున్నారు. నా భర్యగావారుచేయ నిశ్చయించిన బాలికను నేను ప్రేమించలేదు. నే నింకొక బాలికను ప్రేమించితిని. కాని వృద్ధులగు తలిదండ్రులకు కష్టముకలిగించుట నాకు యిష్టములేదు. ఈసందర్భమున మీరేమి సలహాయిచ్చెదరు?

వివాహము మీ యుభయుల సౌఖ్యమునకుగాని వృద్ధులగు తలిదండ్రుల యానందమునకు కాదని మీరెరుగవలయును. తలిదండ్రులు కష్టపడెదరను కారణాన ప్రస్తుతమువివాహము జరగించుకొని అనంతర మాబాలికయెడ ప్రేమచూపకుండ మీరు వర్తించునెడల అంతకన్న అన్యాయ మింకొకటి యుండదు. అతుకని మీకాపురము వృద్ధులకు అపారదుఃఖము కలిగించును. అదియుగాక అంత్య నిష్ఠుర ముకన్న ఆదినిష్ఠురమె మేలని యెరింగి మీ మనోభావములను ముందుగనే మాతాపితల కెరింగించి అంతయు సక్రమముగ సాగులాగునచేయుట సత్యవర్తనము కాగలదు.

"పార్వతీ ప్రియ", హైద్రాబాద్:—ఐదుయేండ్ల క్రితం మేమొక కుర్రవాణ్ణి శాస్త్రరీత్యా దత్తత చేసుకున్నాం మేమనుకొన్నరీతిని ఆ అబ్బాయి సంచరించడము లేదు. అందువల్ల దత్తు రద్దుచేసుకొనాలని మావారుఅంటున్నారు. ఇది సాధ్యమా?

ఒకమారు దత్తస్వీకార మొనరించిన యనంతరము ఆ బాంధవ్యమును దూర మొనరించుటకు

న్యాయశాస్త్రమవకాశమియ్యదు. అందువలన ఆబాలుని వర్తనమును సంస్కరించి మీ కనుకూలమగు రీతి వర్తించులాగున చేయుటయే అవసరము. ఆ బాలునియెడ నెక్కువ ప్రేమ చూపుటయే యీమార్పును కలిగించుటకు సాధనము కాగలదు. మీవారి హృదయమందుగల ఆ విచారమును ఉద్దేశమును నిర్మూలన మొనరించి బాలునియందు మార్పుకలిగించుటగు పవిత్రమగు ప్రేమమార్గమున ప్రయత్నింపనగును. మీయభీష్టము నెరవేరగలదు.

"జనని" బందరు.—నా సోదరికి యిటీవల నొక సుపుత్రుడు కలిగెను. కాని బలహీనయగు తల్లికి పాలు లేవు ఆమెభర్త, బిడ్డకు డబ్బా పాలిస్తునుచున్నాడు, కాని ఆరుమాసముల ఆచేతిబిడ్డ డబ్బాపాలను నిత్యము కక్కుచున్నాడు. తల్లి విచారించుచున్నది. మీరేమి సలహా యిత్తురు.

తల్లిపాలు లేనిసమయమున స్వచ్ఛమైన ఆవుపాలు పట్టుటకన్న వేరు ఉత్తరమ మార్గములేదు. మనదేశమున చాలమంది దురభిప్రాయపడి ఆవుపాలు బిడ్డలకు అపాయకరమనుచు డబ్బాపాలమీద బిడ్డలను పెంచుచున్నారు. ఇదిపొరపాటు. ఆవుపాలను తెచ్చి వాటినొకటి రెండు పొంగులు వచ్చువరకు కాచవలయును. తరువాత మంచినీళ్లను వేరుగ కాచవలయును. అనంతరము ఒకఔన్సు కాచిన పాలలో ఒకఔన్సు వేడినీళ్లుకలిపి ఆ పలుచని పాలనాహారముగా బిడ్డకియ్యవలయును. బిడ్డకు అజీర్తిగాని, జలుబుగాని చేసినచో పాలలో చిన్న వామ్ము మూటవేసి కాచవలయును.

"విమర్శకారుడు" రాజమహేంద్రవరము:—ప్రపంచమునగల ఆయాప్రభుత్వములవారు దినమున కెంతెంత ధనమును ఆయుధములకొరకు వెచ్చించుచున్నారో తెలుపగలిగిన సంతసింతును.

నాగరిక ప్రభుత్వములన్నియు ప్రస్తుతమున అస్త్రసన్యాసమునుగురించి జినీవాలో దీర్ఘోపన్యాసముల గావించుచున్నను మొత్తమున యుద్ధపరికర సన్నాహములకుగాను ప్రపంచమందలి ప్రభుత్వములన్నియు దినమునను సగటున 26,000000 రూపాయలు వెచ్చించుచున్నవి. ఇదియంతయు బూడిద బోసిన పన్నీరని విమర్శకారు లెరుంగవలయును.

"సత్య" తణుకు:—నా యింట యే విషయమునగాని యే మాత్రపు పొరబాటు జరిగినా మావారు వప్పుకొనరు. అణాచేసేవస్తువుకు అణాకాని, పొరపాటున ఖర్చుపెడితే దానిమీద పెద్దతగాయిదా పెంచివేస్తారు మావారు. నిత్యము యిటువంటివి సాగుతూవుంటవి. వీటికి విరుగుడు వుందంటారా?

మీరొనరించిన పొరపాటునుగురించి ఆయన అడిగిన సమయమున చిరునవ్వుతో మీరు అంగీకరించినచో ఆవిషయ మంతటితో అంత మొందును. ఈమారట్టి తగాయిదావచ్చినప్పుడు యీసలహా ననుసరింపుడు మీయింట శాంతి నెలయగలదు.

"చంపక" నెల్లూరు:—క్వీన్ మేరీస్ కళాశాలలోన విద్యల బడసిన నామిత్రురాలు గొడుగును, ఆదియందు సృష్టించినది జోసెఫ్ హన్ వే అను నాంగ్లేయుడని చెప్పుచున్నది. మన పురాణగాధలందు ఛత్రచామరములున్నవి కనుక గొడుగును కనిపెట్టిన దాయాంగ్లేయుడు కాదని నావాదన. మీ యభిప్రాయమేమి?

పాశ్చాత్య దేశముల నాగరకత లేనిదినములలో భారత దేశమున ఛత్రము రాజచిహ్నముగను, అవసర వస్తువుగను ఉపయోగింపబడుచుండెడి. అట్టి సమయమున ఆంగ్లేయుడు ఛత్రమును ఆదిలో సృష్టించెనుట ఆలోచనలేని ఆంగ్ల గ్రంధాధారమగు వాదన. క్రీస్తుకు 700 ఏండ్లముందు ఒక అస్సీరియా రాజు తన సేనలను నడపుసమయమున ఛత్రమునుపయోగించినట్లుగ చూపెడి శిలాచిత్రము దొరకినది. ఆ శకలము బ్రిటిషు వస్తుప్రదర్శనశాలయందు గలదు. పూర్వము భారతదేశమున ఛత్రములు విరివిగా ఉపయోగింపబడినట్లుగ తెలిపెడి బౌద్ధచిత్రము లెన్నియో గలవు. జోసెఫ్ హాన్ వే అను నాంగ్లేయుడు ఇంగ్లాడులో గొడుగులవాడుక నెక్కువగ పెంచిన గౌరవమునే పొందగలడుకాని సృష్టించిన గౌరవము నెంతమాత్రమును పొందజాలడు.

# చలనచిత్రరంగము

ఈ నాటికి భారతమూవీటోన్ కంపెనీవారు తెనుగుటాకీని తయారుచేశారు. ఈ 'భక్తప్రహ్లాద్' టాకీఫిలిములో 50 చక్కని కీర్తనలున్నాయి. ఫిలిము 9,700 అడుగులపొడవు. ఇంత తక్కువలో చలనచిత్రకళకు యేవిధమైనటువంటి లోపమును కలుగనియ్యకుండా తయారుచేయగలిగిన రెడ్డిగారు చాలా ప్రశంసాపాత్రులని బొంబాయి విమర్శకులు యేకాభిప్రాయాన్ని వెలిగక్కారు. దూరం నుంచి పాడినప్పుడు తక్కువశబ్దం వినబడడం, దగ్గరనుంచి పాడినప్పుడు బిగ్గరగా వినబడడము—ఈ యేర్పాటు చేయడం చాలా కష్టమైనవిషయం. అటువంటి క్రమశబ్దపు ఏర్పాటులను రెడ్డిగారు యీ ఫిలిములో ప్రదర్శించారు. ప్రధానపాత్రలు వహించిన శ్రీమతి కుమారికమలాదేవి, వి. వి. సుబ్బారావు, కృష్ణాగార్లు తమతమ పాత్రలను చక్కగా నిర్వహించారు. రెడ్డిగారి ఆంధ్రాభిమానం నిజంగా ప్రశంశింపదగివుంది.

* * *

కొల్హాపుర ప్రభాత సైన్ టోన్ కంపెనీవారి "అయోధ్యాధినాధుడు" అనే హిందీటాకీ చాలా బాగావుంది. ఇదేకథ మహారాష్ట్రభాషలోకూడా తయారుచేయబడింది.

* * *

రంజిత మూవీటోన్ కంపెనీవారి పవిత్రనారీరత్నము (Divine lady) అనేకథను బొంబాయి ప్రజలు విరగబడి చూస్తూవున్నారు. ఈ కథలో గోహారుకన్య ప్రధాననాయిక. కథాంశము సామాజిక సంబంధమైనది. నిశ్చలమగు రహస్యప్రేమ గల యువతియిక్కట్లు విపులముగ యిందు చిత్రింపబడినవి. తరుచు ప్రజాసమూహాము మూఢనమ్మక

మునకులోనై యెంతటి కాఠిన్యతను వహించుచుండునో యీ కథవలన స్పష్టముగ తెలియగలదు.

* * *

సాగర్ మూవీటోన్ వారి "వీర అభిమన్యు" శ్రవణదృశ్యము చాలా మందిని ఆకర్షిస్తున్నది. ఇందు అభిమన్యుపాత్రవహించిన జాల్‌మర్చెంటు తన సహజమగు చురుకుదనమునకు ఉన్నతమగు శాస్త్రీయసంగీతప్రదర్శనమును జతచేసి మన్ననల నందియున్నాడు. శబ్దనిరీకరణ విధానమందుమాత్రము కొంత లోపమున్నది.

* * *

ఇంపీరియల్ కంపెనివారి "సతీసోనీ" కథను శబ్దదృశ్యముగ తయారుచేయుచున్నారు.

సాగర్ కంపెనీవారి శ్రీమతి "మీరాబాయి" యొక్క భక్తిపూరితజీవనమును చిత్రించుచున్నారు. ప్రధాననాయిక మీరాబాయిపాత్రను జుబేదా వహిస్తున్నది.

* * *

వంగరాష్ట్రంలో గత యేడాదిలో తయారైన ఫిలిములన్నింటిలో "దేవిచౌదరాణి" ఫిలుము అన్ని విషయములలోను ఉన్నతమై అగ్రస్థానం వహిస్తున్నది.

మరాసులో సినిమాపత్రికలు యెక్కువ అయిపోయినవి. కాని యిదివరకు పద్ధతిచూస్తే యేది యెంతకాలంవరకు నిలుస్తుందో అన్నది ఒక గడు సార్వ విషయం. ఇప్పటికి Movie-mirror, Amusment weekly, Kinema weekly, Screen and sport, Happy India, అంటూ ఐదుపత్రికలు బయల్దేరాయి. ప్రత్యేకవిషయాలు లేకుండా అన్నీ వొకేతరహాగా వున్నాయి.

* * *

బ్రిటిషువాళ్లు ఎంతతంటాలుపడుతున్నా ఇంతవరకూ బ్రిటిషుఫిలిములు అమెరికాఫిలిములతో పోల్చడానికి తగినస్థితికి రావడములేదు. తమ అశక్తతచూచి విచారించి ధైర్యంతెచ్చుకొని అదనపుప్రయత్నంచేయడానికి బదులుగా బ్రిటిషువారు యీర్ష్యచూపుతూ వాళ్ళదేశంలోనికి యితరదేశాల ఫిలిములు రాకుండాచేయడానికి రహస్యంగా ప్రయత్నిస్తున్నారు. అదేవిధంగా ఇండియాలో చెయ్యడానికి ప్రభుత్వంపూనుకొనదు సరేగదా యెవరన్నా అటువంటిప్రచారం చెయ్యడానికి పూనుకుంటే అది నేరంక్రింద తేలుతుదిం!


ఆంగిరసనామసంవత్సర

ఆనందబోధిని నిమ్మగడ్డ పంచాంగము.

పూర్తి వివరములుగల మా పంచాంగము గతవత్సరము విరివిగా సర్కారులు, బర్మా, హైద్రాబాదు, రాయలసీమ, పూసా మున్నగు వివిధప్రదేశములందును అమ్ముడుపోయినది. ఈ వత్సరము మా పంచాంగము నూతన విషయములతో తనరారుచున్నది. వర్తకులకు మంచి లాభముండగలదు; వలయుకాపీలకు వెంటనే వ్రాయుడు.

పంచాంగము 1-కి 0-0-6. 6-కి 0-2-6. 12-కి 0-4-0. 25-కి 0-6-6.
50-కి 0-12-0. 100-కి 1-6-0.

ఆనందబోధిని ఆఫీసు, పోస్టుబాక్సు నెం. 167, మద్రాసు.

# యోమెరి.

(శ్రీ ఎ. వి. రామచంద్ర బి. ఎ.)

జపాను వివాహమహోత్సవమును 'యోమెరి' అందురు. యోమెరి అనగా వధువు వరునియింటికి వచ్చుట. సాధారణముగ వివాహము రాత్రులందు జరుపబడును. కొన్ని గొప్పపట్టణములందు సాయంత్రములందు జరుపబడుటయుగలదు. జపాను వివాహవిధానమునకును మతమునకును యెట్టిసంబంధమును లేదు. వివాహములు 'షింటోలి' యని వ్యవహరింపబడు దేవళములందు జరుగును. పెండ్లికూతురుతోడ ఆమె తలిదండ్రులును వివాహమునుసమకూర్చుటకు తోడ్పడిన మధ్యవర్తిదంపతులును వరునియింటికి వత్తురు. వధువు నూతన వైవాహికవస్త్రములను ధరించును. అదిగాక తలపై త్రికోణాకారముగల తెల్లనిదట్టిని ధరించును. దీనికి 'సునోకాకుషి (Tsunokakushi) అనిపేరు. స్త్రీలకు ఒర్వరానితనమను శృంగములు గలవనియు అవి యీదట్టిక్రింద దాగియున్నవనియు వారినమ్మకము. ఈ యాచారము లన్నియు పాశ్చాత్యులసహవాసముచే చాలవరకు నేడు మాయమగుచున్నవి.

సన్మానపుగదియందు వధూవరులను ఒకరియెదురుగ నొకరిని కూరుచుండబెట్టెదరు. వారితోడ వారితలిదండ్రులు, మధ్యవర్తిదంపతులు, పనికత్తెలుమాత్ర ముందురు. అంతయు సిద్ధముకాగానే మూడుగిన్నెలు వరునివద్దకు తేబడును. అతడు పైగిన్నెను తీసికొనగానే ఒకపనికత్తె 'సేకి' (Sake) అను పానీయమును అందుపోయును. మూడుసార్లు మూడుగ్రుక్కిళ్లు త్రాగగనే అదేగిన్నెతో మూడుగ్రుక్కిళ్లు పెండ్లికుమార్తె 'సేకి'ని త్రాగును. పిమ్మట రెండవగిన్నె సేకితోనింపబడి ముందుపెండ్లికుమార్తెకును పిమ్మట పెండ్లికొమరునకు యివ్వబడును. మూడవగిన్నె మొదట వరునికిని పిమ్మట వధువునకును యివ్వబడును. ఈవిధముగ మూడుగిన్నెలును మూడుసార్లునింపబడి మూడుగుక్కిళ్లతో త్రాగబడును. కాబట్టి యీ త్రాగుడువిందుకు San-San-kudo, (మూడు, మూడు, తొమ్మిదిసార్లు) అని పేరువచ్చెను. దీనితో వివాహము యథావిధిగ జరిగినదని యెన్నుకొనబడును.

సాక్-సాక్-కుడో త్రాగగనే పెండ్లివిందులు ఆరంభమగును. దీనికి బంధుమిత్రాదులందరును వత్తురు.

సంబంధము చేయు రెండుకుటుంబముల బాంధవ్యమును దృఢపఱచుటకుకూడ సేకిత్రాగుపద్ధతి అవలంబింపబడును. ఇరువంశములవారును పంక్తిదీరి ఎదురెదురుగ కూర్చుందురు: ముందుతండ్రి, పిమ్మటతల్లి, అటువెనుక వధూవరులు. మొదట పెండ్లికొమరునితండ్రి సేకిపానీయమును త్రాగును. అదేపాత్రతో పెండ్లికొమరిత త్రాగును. కట్టకడపట ఆపాత్ర పెండ్లికొమరుని తల్లివద్దకువచ్చును. రెండవగిన్నె పెండ్లికొమరితదగ్గరనుండి పెండ్లికొమరునికిని పిమ్మట పెండ్లికూతురు తల్లివద్దకు పోవును. మూడవగిన్నె పెండ్లికూతురి తండ్రిదగ్గరనుండి పెండ్లికొడుకు తండ్రికిని, పెండ్లికూతురు తల్లికిని, పెండ్లికొమరుని తల్లికిని, పెండ్లికూతురికిని, పెండ్లికొమరునికిని చేరును. వీటితో యిరువురి బాంధవ్యమును దృఢపడినది.

బంధుమిత్రాదుల సమావేశమునకై మరియొకవిందు యేర్పాటుచేయబడుచున్నది. అది మరియొకనాడు జరుగును.

పెండ్లి అయినక్రొత్తలో దంపతులు సంతోషముగ ప్రయాణముసల్పుట యిటీవల పాశ్చాత్యుల సహవాసముచే యేర్పడినది. దీనినే హనిమూన్ట్రిప్సు (Honeymoon trips) అందురు. దీనికిబదులు పూర్వము సాటొగెరి (Satogaeri) అను ఆచారముండెను. పల్లెటూళ్లయందు యిప్పుడును యీఆచారము గలదు.

వివాహమైన మరునాడు సనాతనాచారవిధిగ విందులుజరుగును. రెండవనాడు వధువును బంధుమిత్రాదులయిండ్లకు గొనిపోయి వారిపరిచయమును ఆమెకు కల్గింతురు. నూత్నపరిచయ భాగ్యమునకు అతిధులుకూడ పిలువబడుదురు.

మూడవదినము సాటొగెరి దినము. ఆనాడు పెండ్లికూతురు పుట్టింటికిపోవును. కూడ భర్తరాడుగాని ఆతని తరఫువారు దీసికొనిపోయి వదలుదురు. రెండురాత్రులు ఒకపగలు విందులు అయినవెనుక ఆమెకిదియే విశ్రాంతికవకాశము. తనభర్త, వారిబంధువులగూర్చి ముచ్చటించుట కిదియేసమయము. బహుశా యిదివరకు తన మగని యెరిగియుండదు కాబట్టి తనతలిదండ్రులతో చెప్పికొనుట కెన్నియో సంగతులుండును.

పెండ్లి అయిననాల్గవనాడు అనగా భార్యపుట్టింటికిపోయిన మరునాడు పెండ్లికొమరుడు మామగారికిని అతని బంధువులకును తగిన సన్మానపరికరములతో అత్తగారింటికి వచ్చును. అపుడు మరియొక్క విందుజరుగును. పెండ్లికుమార్తెవారికిని పెండ్లికొడుకునకును యీసమయముననే పరిచయమేర్పడును. బంధువులకలయిక యింతటితో పూర్తియగును.

అత్తవారియింట ఒకదినము గడపినవెనుక భార్యాసమేతుడై వరుడు స్వగృహమునకుపోవును. అపుడు తనకై భర్త తెచ్చిన (Kimono) కిమోనో అను వస్త్రమును వధువుదాల్చును.

సటోగెరి ముగియగానే నూతనవివాహిత తనసంసారమునందు దీక్షతో ప్రవేశించుచున్నది. బహుశా పుట్టింటికి మరలపోవుటకు ఆమెకువీలుండదు. సాటోగెరి ఒక్కటియే యిట్టిఅవకాశమును కల్గించుచున్నది. ఈ ఆచారమే భార్యాభర్తల ప్రేమను ప్రోదిచేయునని పెద్దలనమ్మిక. సాధారణము ఆలుమగల నూతనసమావేశ మీసమయాననే.

నూత్న దంపతీప్రయాణములు వాడుకలోనికిరాగానే సాటోగెరి మరిగిపోవుచున్నది. భార్యలు దూరదేశములనుండి వచ్చుటచేతను యీవాడుక యిటీవల తప్పిపోవుచున్నది. [అంశము జపాన్‌టైమ్సునుండి సేకరించడమైనది.]

---

ద్వితీయ వత్సర విజయప్రయాణము.

ఆనందబోధిని ఆంధ్రగృహములందలి బాలురుమొదలుకొని వృద్ధులవరకును చదివి ఆనందించుటకు తగిన హాంశములతో చిత్రములతో ప్రతి ఆంగ్లమాసారంభమునను వెలువడుచున్నది. ఆయా గృహములందలి ప్రతివారును విరామ సమయములయందీ యుత్తమ పత్రికను చదువుచు సంతసించుచున్నారు. సూత్మమార్గముల ననుసరించి సుబోధలనుగావించు యీ ఆనందబోధిని మీయొక్కయు మీ మిత్రులయొక్కయు సహాయమును గోరుచున్నది. పత్రికాభివృద్ధి ఉదారులగు మీమీద నాధారపడియున్నది. వెంటనే చందాదారులై విద్యుక్తధర్మమును నిర్వహింపుడు.

# జపానుదేశ మహిళా స్వాతంత్ర్యము.

(శ్రీ రుద్రరాజు వేంకటరామరాజు)

నేడుజపానుదేశము అసియాఖండ ముయొక్క కళాసారమునకు గుండెకాయ. దీని విస్తీర్ణము 1,40,300 చ॥ మైళ్లు, జనసంఖ్య 7,55,00,000 లు స్వాధీనరాజ్యములు 95,700 చ॥ మైళ్లు. జనసంఖ్య 1,80,00,000 లు. జనసంఖ్యయందు ఇంగ్లాండు, చీనా, రష్యా, అమెరికాదేశముల తరువాత పెద్ద దేశము. సైన్యమందు, వాణిజ్యమందు, స్వేచ్ఛయందు ఇంగ్లాండు అమెరికాలకు తీసిపోదు.

జపాను దేశమున మహిళోద్యమము ప్రారంభింపబడి యెక్కువ సంవత్సరములుకాలేదు. పాశ్చాత్యమహాసామ్రాజ్యములలో నొక్కటగు రష్యానుఎప్పుడు జపానువారు, యుద్ధమునందు పరాభూతుల గావించిరో అప్పటినుండియు జపాను దేశమున నూతనశక్తియొండు ఆవిర్భవించినది. పూర్వఖండవాసుల అఖండశక్తిని పాశ్చాత్యులు చవిచూచి దిగ్భ్రమ జెందిరి. శిల్ప వాణిజ్య సాహిత్య దర్శన విజ్ఞానాది సమస్త క్షేత్రములందు నూతనశక్తి యొండుద్భవించినది. జపానుప్రక్కవరకు పాశ్చాత్యదేశములు వ్యాపించియున్నను జపానీయుల సాంప్రదాయములుమాత్రము మారలేదు. భాషపూర్వమువలెనే దేశభక్తిని, స్వాతంత్ర్యమును యువకులందు ప్రేరేపించుచున్నది. జపానుభాషయందు దేశాభిమానము స్వాతంత్రేచ్ఛ వెదజల్లు గ్రంధరాజము లెన్నియో ప్రచురింపబడుచున్నవి. జపానీయుల చిరకీర్తిని గానముచేయు గాయకులకును, కవి సార్వభౌములకును కొదువలేదు. దేశమాతయొక్క మాధురీమహిమను వివిధ రీతుల చిత్రింపగల చిత్రకారులు లేక పోలేదు. వీరులకును, శూరశిఖామణులకును నేడు జపాను దేశముపట్టుకొమ్మ. ప్రజలయొక్క స్వాతంత్ర్యాభిలాష, పట్టుదల, ఓర్పు, త్యాగము పాశ్చాత్యులను నేడు మూర్ఛనొందించుచున్నవి. అనేక నదీనదంబులు దేశసౌభాగ్యమును పెంపొందించుచు తమ మంజులధ్వనితో శాంతమహాసముద్రమున, జపాను సముద్రమున సంగమించుచున్నవి.

రష్యా, జపాను యుద్ధానంతరము జపాను వనితలు స్వతంత్రతకొరకు కండ్లుతెరచిరి. క్రీ॥ శ॥ 1909 జపాను మహిళామండలి తమ ఉద్యమాశవ్యకతను గూర్చి ఆందోళన ప్రారంభించిరి. చాల కాలమువరకు తమప్రాచీన సాంప్రదాయములను నూతన ఫక్కిని సంస్కరింపజాలకపోయిరి. అనేకచోట్ల స్త్రీజనసమితులను స్థాపించిరి. తమ ఉద్యమాభిప్రాయములను గ్రామగ్రామములకు వెదజల్లుటకు స్థాయిమహిళా సమితి నొకటి స్థాపించిరి. దీనినే మహిళాదేశ సేవకసంఘమని పిలచెదరు. 1909 సం॥ మన యీ సంఘమున చేరిన స్త్రీ సభ్యురాండ్రు 15 లక్షలు.

క్రీ. శ. 1909 మొదలు 1021వరకు జపాను దేశమున 20 కన్నఎక్కువగా మహిళా సంఘములు స్థాపింపబడినవి. మా సంఘములు ప్రారంభమున

సంఘసంస్కరణ కేవిధమైన శ్రద్ధతీసికొనలేక పోయినవి. సామాన్య యువతీమణులకు సహాయము చేయుటయే యీ సంస్థల ప్రధానోద్దేశము. క్రి.శ. 1921 ప్రారంభమున బీదలగు కార్మిక స్త్రీజనమునకు తగుప్రబోధము చేయుటకు వేరొక సంఘమునకు నాయకురాలును జన్మధాత్రియు ఈ ఉసీజ్ ఆకూ అనువనితారత్నము. ఈమే తన సోదరీమణులకు చేయవలసిన సాంఘిక సేవ చాల అధికముగా నున్నదని తలపోసినది. దేశాభివృద్ధికి స్త్రీలయందు విద్యాభివృద్ధియు స్వాతంత్ర్యేచ్ఛయు ప్రధానసోపానములని యీనారీమణి తిలకించినది. ఇట్టి యుద్దేశ్యములతో ప్రకేపింప బడినదై ఈ ఊసీజ్ ఆకూ స్త్రీజనసమితులను స్థాపించినది. క్రమముగా శ్రీమతి ఈ ఊ సీజీఆకూ యొక్క ఆదర్శము జపానుదేశమున ప్రచలితమై పోయెను. విదుషీమణులు కూడ యీ స్త్రీజనోద్యమ ప్రభావమునుగాంచి అచ్చెరువొంది ఆసమితులలో సభ్యురాండ్రై దేశాభ్యుదయమునకు తోడ్పడిరి. స్త్రీజన సామాన్యమునందున ప్రత్యేక అభావములను తొలగించి నూతన వికాసమును పెంపొందచేయుటకే మహిళాసమితులు స్థాపింపబడినవి. ఈసమితులు శాఖామహిళాసమితులనియు, కేంద్రమహిళాసమితులనియు రెండు విధములు. ఇందు కేంద్ర మహిళాసంఘము 43 కన్న నెక్కువ గలవు.

ప్రథమావస్థయందు జపానుదేశమున నారీ అందోళన కేవలము సమాజము నుద్ధరించుటకే ఏర్పాటు చేయబడినది. శిశుపాలన దుఃఖితలగు సోదరీమణులనుద్ధరించుట యుద్ధక్షేత్రముల క్షతగాత్రులైన సైనికనికాయంబులకు పరిచర్య చేయుట పతిత స్త్రీజన సహస్రంబుల నుద్ధరించుట మొదలగుపనుల వలననే జపానుస్త్రీలు మొదట సంతుష్టి చెందువారు. వారు తమ స్త్రీస్వాతంత్ర్యమును గూర్చి ఆలోచింప నేలేదు. తరువాత నారీఉద్యమము జపానుదేశమున నూతనాకారము దాల్చినది. వారు సంఘసంస్కరణచే సంతుష్టినొందక రాజకీయ స్వతంత్రతకొరకు ఆందోళనచేయుట మొదలిడిరి. జపాను మహిళలనిరంతరప్రయత్నముచే ఆర్థిక సివిల్ క్రిమినన్ శాసనములందు కొంతపరివర్తన జరుగుట మొదలయ్యెను. జపాను యువతులుకోర్టులకువెళ్లి తమవ్యాజ్యముల నడుపుకొనుటకు అధికార మొసంగపడినది. జపాను పూర్వశాసనానుసారము వ్యభిచార నేరము విచారణసమయమున కోర్టుకువచ్చివినిన స్త్రీ అపరాధినిగా పరిగణింపబడుచుండెను. పతిసమక్షమున వ్యభిచార నేరము రుజువైన స్త్రీని జ్యూరికూడ వ్యభిచారిణియని చెప్పజాలరు. ఈపైనుదాహరించిన దోషములనునిర్మూలించుటకు పార్లమెంటునందొక బిల్లుపెట్టిరి. ఈశాసనానుసారము స్త్రీపురుషులు సమభావముతో నొకరికొకరు జవాబుదారులయ్యెదరు. జపానుదేశరాజశాసనమున పురుషుడు ప్రథమ స్థానమున నున్నాడు. పురుషునితో సమానత్వము పొందుటకు స్త్రీకి హక్కులేదు. ఇట్టిభావమును రూపుమాపవలెననియు, స్త్రీలకు పురుషులతో పాటు సమానస్వేచ్ఛ నొసంగవలెనయు జపాను యువతులు ఆందోళన చేయుట మొదలిడిరి. రాజసభలందు పురుషులతో పాటు స్త్రీలకు అర్హస్థానంబులొసంగవలెనని ప్రచారముచేయుట ప్రారంభించిరి. నవీనరాజశాసనానుసారము జననీజనకుల అనంతరము తనపైతృకఆస్తికి సోదరునివలె సోదరి కూడ సమానభాగమునకు వారసురాలగుచున్నది. జపాను పార్లమెంటునందు యువతీమణులకు నాగరికప్రపంచములో రాజకీయ స్వాతంత్ర్యమునకు వలయు కొన్ని శాసనములు చేయబడినవి. ఈశాసనములవలన అన్ని రాజకీయసంస్థలయందు భాగము తీసికొనుటకు స్త్రీలకు హక్కుగలదు. ఇదివరకు ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గములందు స్త్రీలను

నియమించుటకెట్టి విఘ్నములుండెనో అవి అన్నియు యీ నూతన శాసనములవల్ల పటాపంచలైనవి. "జపాన్ పబ్లిక్ ఇంటలిజెన్సు ఆఫీసు" ప్రధానోద్యోగి ఒక యువతీమణి. ఈమె నామము శ్రీమతి, జని టూటా మంట. యింతకుపూర్వము జపానుయువతులు సర్కారు ప్రధాన కార్యస్థానముల వేనియందైనను నియమింపబడలేదు. కొంత కాలముక్రిందట నేస్త్రీలు రాజకీయమున వెనుకబడియుండిరో, అట్టియువతులు నేడు ప్రతి రాజకీయసంస్థయందు ప్రవేశించుచున్నారు. ఈమాగూర్చి" స్థానాంతర్గతమైన "యూనాని గ్రామ్యకృషి సమితియందు 19 గురు సభ్యులు మహిళలే! నేడు జపానుదేశవనితలు తమ పురుషులతోబాటు స్వేచ్ఛననుభవించుచు తమ దేశమునకేగాక ఆసియాఖండస్థమగు నితర దేశములకు మార్గదర్శినులగుచున్నారు.

స్త్రీజనోద్యమమునకు ఫలితముగా పండితుల సానుభూతితో, యువతీమణుల కొరకు ఫస్టుగ్రేడ్ కాలేజి స్థాపింపబడెను. ఈ కళాశాల స్థాపనార్థము దివారాత్రములు నిరంతర కృషి సల్పిన శ్రీమతి డాక్టరు "చోశియా నామము జపానీయులకేగాక యితరదేశవాసులకుకూడ చిరస్మరణీయమైనది. ఈ మహిళాకళాశాలకు ప్రిన్సిపాలగు ప్రొఫెసర్ శ్రీమతియోచినా" త్యాగము పట్టుదల యువతీమణులకు వాణిజ్యమును శిక్షణ నొసంగుటకు ఒక "కమర్షియల్ స్కూలుకూడ స్థాపింపబడెను. యీ సంస్థల అభివృద్ధికి గవర్నమెంటవారు విశేష ఆదరణ చూపుటయేగాక, కొందరు విద్యార్థినులకు నుచిత వేతనములు ఒసంగుచున్నారు. నవీనజ్ఞానమందు జపానుస్త్రీలు వెనుకబడియుండియుండ లేదు. శ్రీమతి "కనకో" అను నామె విజ్ఞానశాస్త్రమందు ప్రథమశ్రేణియందుత్తీర్ణురాలై "డాక్టరు" బిరుదమునుపొందెను. ఈమె అంతర్జాతీయ మహిళాసంఘమునందు సభ్యురాలు, ఆధునిక శిక్షణయందు సభ్యతయందు శక్తియందు, ప్రపంచమున నేదేశమునకు నేడుజపానుతీసిపోదు. జపాను దేశోన్నత్యమాత్రము జపాను రష్యాలయుద్ధానంతరమే కనుగొనబడినది. 1920 వరకు నెట్టి స్వేచ్ఛనెరుంగని జపానుయువతులు నేడు పురుషులతోబాటు ప్రతి సంస్థయందు సమానత్వమును బడయుచున్నారు. నేడు జపానుదేశమున 1200 స్త్రీలు డాక్టర్లుగాను, 3500 దాదులుగాను, 500 దంతచికిత్సకులుగాను పనిచేయుచున్నారు. యొకొహామా, టోకియో మొదలగు మహానగరములందు స్త్రీలు లక్షలకొలది పనిచేయుచున్నారు. కొన్ని ధూమనౌకలమీద కెప్టన్లుగా యువతీమణులు నియమింపబడియున్నారు. స్త్రీలు మోటార్లు నడపుచున్నారు. పెద్ద పెద్ద వర్తకములు చేయుచున్నారు. స్త్రీజనప్రబోధమునకు జపానుదేశమున పక్షపత్రికలైతేనేమి, మాసపత్రికలైనేమి 20 గలవు.

# *చీనావిద్యార్థుల విప్లవోద్యమము.

కౌమింగ్ టాంగ్ చేతను, నాన్‌కింగ్ ప్రభుత్వముచేతను గతఐదువత్సరముల పొడవునను చీనా విద్యార్థుల ఉద్యమము తీవ్రముగ అణచివేయ బడుచున్నది. కాని చీనా విద్యార్థులు మాత్రము ఆధునిక రాజకీయ నాయకత్వమందు తమకుకూడ కొంతప్రముఖస్థానము కావలయునని పోరాడుచున్నారు. చీనాదేశమును నేడావరించియున్న విషమపరిస్థితులను గమనించి విద్యార్థులు దేశమునకై శ్రమపడ తలపడియున్నారు. సెప్టెంబరు పదునెనిమిదవ తేదిన ముక్డెన్ నగరమును జపాను సేనలాక్రమించుటను గాంచిన చీనా విద్యార్థులు ఒకుమ్మడి విజృంభింప దొడంగిరి. షాంగ్‌హేయందలి 55000 లవిద్యార్థులు సాధారణ హరతాళమును ఒక దినమున సాగించి నాన్‌కింగ్ ప్రభుత్వము యొక్క వర్తనముయెడ తమసమ్మతిని వెలిబుచ్చి యుండిరి. ప్రభుత్వపు టుత్తరువులనుల్లంఘించుచు డిశెంబరు 15వ తేదినాటికి అఖిల చీనా విద్యార్థి సంఘ అవసర సమావేశమును విప్లవ కార్యక్రమము నేర్పరచి దానిననుసరింపజేయుటకు తగిన ప్రయత్నములు కావింప నిర్ణయించుటకును, మంచూరియా విషయమున నానారాష్ట్ర సమితి వక్రపథము ననుసరింపనున్నది గాన ఆ సమితి సభ్యత్వమును వదలుకొన వలసినదనియు తీర్మానించుటకే యీ సమావేశము. విదేశాంగోద్యోగి డాక్టర్ వెల్లింగ్‌టన్ కూ అనునాయన మంచూరియాను రహస్యముగ జపానున కమ్మివేయ ప్రయత్నపడినట్లు తెలియుటచే ఆ విషయముగు నిరసనమును వెలిబుచ్చుటకును నిర్ణయింపబడియెను. వేలకొలది విధ్యార్థులు షాంగ్‌హైనగరమునకు చేరుకొనిరి. వీరందరును తమఅభిప్రాయములను విన్నవించుకొను పద్ధతిమాని, మాకిది కావలయును, యీజాతీయాంశ మీవిధమున జరుగవలయును, అని ఖచ్చితముగ వెలిబలుక దొడగిరి. డిశెంబరు 5-వ తేదిన పెకింగ్ నగరమందలి జాతీయ విశ్వకళాపరిషత్తునకు జెందిన 185 మంది విద్యార్థులు నాన్‌కింగ్ ప్రభుత్వముచే బందీ

* [ఫిబ్రవరి "మోడరన్ రివ్యూ"లో తత్పత్రికా ప్రత్యేకవిలేఖరి వ్రాసిన వ్యాసముయొక్క సారాంశ మిట పొందుపరుపబడి యున్నది.]

గావింపబడిచితుకదన్నబడిరి. ప్రభుత్వవర్తనముయెడ అసమ్మతిని వెలిగ్రక్కు తిరస్కారోత్సవమును సాగించుటయే కారణముగ నిదియంతయు సాగినది. విద్యార్థులను పోలీసులుబంధించిరని విన్న కేంద్రవిశ్వకళాపరిషత్తు విద్యార్థులందరును ఒక్కుమ్మడిగా పోయి విశ్వకళాపరిషత్తు అధ్యక్షుని కార్యాలయముమీఁదపడిరి. అతడుకానుపించిమి, కార్యదర్శిని చితుగదన్ని వీధులలోనికివచ్చి పోలీసుపటాలములతో పోరాడి పోలీసు కమిషనరును మరియొక పెద్దయుద్యోగినియు బంధించి ఒక రహస్యమగు ప్రదేశమున దాచియుంచిరి. నగరమున మార్షల్ శాసనములులో నుంచబడినను షాంగ్ హేవిద్యార్థులు వేలకొలది జాతీయబృందమును నాన్ కింగ్ నగరమున జేరదొడగిరి. నగరమున నిరసనోత్సవములు విపరీతముగ సాగించిరి. సినాన్ నగరమందలి విద్యార్థులు నాన్ కింగ్ నగరమున కేగుటకు ట్రెయిను సౌకర్యముల కలిగించవలసినదని ప్రకటించి అందులకనుకూల వాతావరణ మేర్పడని కారణమున సైనికదళములతో తీవ్రముగ పోరాడిరి. పెకింగ్ నగరమున విద్యార్థులు రైలుపట్టాలమీఁద పరుండి సాధారణ రైలుచలనములను పూర్తిగ అరికట్టిరి. షాంగ్ హేనగరమందలి విద్యార్థులను వ్యతిరేక ప్రచారకోత్సవములను సాగింప వలదని చీనాప్రభుత్వమును, విదేశ అధికారులునుచేరి హెచ్చరించిరి. ఇందులకు ప్రత్యుత్తరముగ విద్యార్థులు తమ అసమ్మతిని వెలిబుచ్చుచు బ్రహ్మాండమగు సభను సాగించిరి. ఈసభకు హాజరైన 400 ప్రతినిధులు "Dare to Die Corpse" అనేపేరనొక సంఘమును నెలకొల్పిరి. చీనాప్రభుత్వము చీనాజాతికిగాని వచ్చిన అమర్యాదను తొలగించుటకుగాను మంచూరియాకేగి యుద్ధముసాగించి దేశమునకై ప్రాణములను కోలుపోయెదమని ప్రకటించిరి. ఇందులకు ప్రత్యుత్తరముగ ప్రభుత్వము పోలీసుల సహాయమున చాలమంది విద్యార్థులను హతమార్చెను. ఛాంగ్ షా నగరములో 7 మంది విద్యార్థులు తుపాకులతో కాల్చబడిరి. నాన్ కింగ్ నగరములో అనేకమంది విద్యార్థులు హత్యగావింపబడిరని కూడ వినవచ్చెను.

ఇంతటి తీవ్రముగ విద్యార్థులనణంప ప్రయత్నించినను ఆయుద్రేకమంతము కాలేదు. చీనాలో 250,000 మంది విద్యార్థులుకలరు. చీనా విద్యార్థులు చాలకాలము నుండియు నిశ్చలమగు బలమును ప్రదర్శించుచున్నారు. చీనా దేశములో విద్యాగ్రంథ

ము లేని వారి సంఖ్య అపారమగుటవలన విద్యార్థులకు యెక్కువ పలుకుబడికలదు. మొత్తముమీద 1919వ సం॥ నుండియు చీనా విద్యార్థుల రాజకీయోద్యమము దినదినాభివృద్ధినందు చున్నదియేగాని, తగ్గుటలేదు. 1925–27 వరకును విజృంభించిన కార్మికోద్యమమునకు చీనావిద్యార్థులే కారణము. దేశమున రైతుసంఘములను నెలకొల్పి వారికి బలమునుకల్పించిరి. విద్యార్థులలో కమ్యూనిస్టు సిద్ధాంతములు త్వరలో అల్లుకపోయినవి, అందువల్ల ఆతత్వమును అంతమొందించుటకుగాను ప్రభుత్వము తీవ్రపథముల ననుసరించినది. అందువలన దేశమునగల విద్యార్థులను చాలమందిని వీథులలోనికి తరిమివైచిరి. కార్మిక విశ్వవిద్యాలయమువంటి విద్యాపీఠములు కొన్ని రద్దుచేయబడినవి. ఇతర విద్యాసంస్థలందలి విద్యార్థులనుకూడా తీవ్రముగ పరిశోధించి చాలమందిని తొలగించి వాటిలో పెట్టుబడిదారులతత్వముగల యువకులనే యుంచిరి. ఇన్ని చేసినను విద్యార్థులలోని ఉద్రేకముమాత్రము చచ్చిపోయినటులు కానుపించుటలేదు. ఒకనాటికింకొకనాటికిని విద్యార్థులలో కమ్యూనిస్టుతత్వము యెక్కువ పెరిగిపోవుచున్నది. పైకి మతగ్రంథమువలె అట్టయు కొన్ని కాగితములును ఉండినను లోన కమ్యూనిస్టు నాయకులజీవితములును వారల సిద్ధాంతములుమాత్రమె యుండును. ఈవిధమున కమ్యూనిజము చీనాయువకులలో విపరీతముగ పెరిగిపోవుచున్నది. దౌర్జన్యమార్గముల ననుసరించి యీయుద్యమము నణంప ప్రభుత్వము పూనుకొనియున్న కారణమున 45,000 విద్యార్థులు వీథులలోన నున్నారు. దేశమునగల కార్మికులనందరిని ఒకదినము హరతాళము సాగింపవలసినదిగ హెచ్చరించుచున్నారు. విదేశబలముయొక్క సహాయమున నీయలజడిని అణంప చీనాప్రభుత్వము పూనియున్నది. అందువలన విద్యార్థులయెడ ప్రయోగింపబడుచున్న అత్యాచారములు చీనాప్రభుత్వ మొనరించినవో విదేశాధికారములు ప్రయోగించినవో తెలుప వీలులేకున్నది.

# దేశదిమ్మరి.

వైద్యాలయావరణదాటిన తరవాత దాదులు (Nurses) విద్యార్థులతో అధికారుల అనుమతిలేకుండా మాటాడరాదని బొంబాయిలోని ఒక మునిసిపల్ ఆసుపత్రి అధికారియైన డీన్ ప్రచురించినట్లుగా ఒక బొంబాయిపత్రికలో వుంది.

విద్యార్థులతో దాదులు వైద్యాలయావరణంలో మాటాడవద్దనీ, వైద్యాలయావరణ దాటినతరవాత విద్యార్థులతో మాటాడదలచుకొన్నదాదులు ముందుగా అధికారులయొక్క అనుమతిని పొందాలనీ తేలుతుంది.

ఈ అధికారులు అడవి పర్మిట్ రసీదు (forest permit reciept) వంటి దేదన్నా వ్రాతమూలకమైన హుకుముయిస్తారా?

* * *

ఇంగ్లీషువాళ్లు, ఫ్రెంచివాళ్లును, ఒకదినం కులాసాకోసం ఖర్చుపెట్టే మొత్తమును, త్రాగుడుఖర్చును అట్టేపెడితే అమెరికాకుయివ్వవలసిన వడ్డీడబ్బులను సునాయాసంగా యిచ్చివెయ్యవచ్చునని పరిశోధకులు అంచనావేశారు. కాని అలాగుచెయ్యడానికి ఇంగ్లీషువాళ్లు వొప్పుతారా? ఒక్కనాటి త్రాగుడు కట్టివెయ్యగల ఆలోచనేవుంటే పాపం పుస్సీఫుట్‌జాన్సన్ కన్నుపోవలసిన అవసరమేవుండేది కాదు. చేపలకు నీళ్లుయెంతఅవసరమో ఆంగ్లేయశిఖామణులకు మధువంత అవసరము!

* * *

దొంగసన్యాసులు మఠాధిపతులు మనదేశంలో యెక్కువగా వున్నారు. నలువురచేతా నాలుగుపైసాలు ప్రోగుచేయించడమున్ను ఆడబ్బు వాళ్లుమూటలాగు దగ్గరపెట్టుకొని స్వార్థంకోసం ఖర్చుచేస్తూ ప్రజలనుమోసపుచ్చడము మామూలు అయింది. అదేవిధంగా దొంగసన్యాసులుకూడా వ్యవహరిస్తూవున్నారు.

లక్నోనగరప్రాంతానగల ఒకగ్రామంలో ఒకస్త్రీ, ఫకీరొకడువస్తే అతడు మంచి ఆధ్యాత్మికచింతనముకలవాడనే తలంపుతో ఆశ్రయమిచ్చింది. ఇంలావుండగా ఆ యింటావిడివయొక్క అవివాహితయైన కూతురు మాయమైంది. ఆ ఫకీరుమీద

ప్రజలు అనుమానంకనపరచినా యింటి యజమానురాలుమట్టుకు నమ్మలేదు, ఆఖరుకు ప్రక్కగ్రామంలోవున్న ఆ ఫకీరుయొక్కయిల్లు వెతకేసరికి ఆ యమ్మాయి అక్కడవుంది. ఫకీరుమహాశయునియొక్క సద్వర్తనానికి సంతోషించి న్యాయమూర్తి ఆయన్ని రాజబంధువుగా వుండడానికిగాను ఏదేండ్లు బంధిఖానాకంపించాడు. చాలుగదా యీసత్కారం!

* * *

దేవదాసీసంఘం పోకూడదనీ, అది ఆలాగునే మారకుండా వ్యభిచారమే వృత్తిగాగలిగివుండాలని సనాతన ధర్మపరాయణులు తలుస్తూవున్నారు. నిజంగా యీ సనాతనులనుకొనే అధర్మపరాయణులయొక్క మొండిశిఖండివర్తనం నాకు యెంతనన్నా ఆశ్చర్యం కలిగిస్తున్నది. విద్యలను కళలను అభివృద్ధిచేస్తూ తమజీవితాన్ని చాలావరకు అవివాహితులుగనేవుండి గడుపదలచుకొన్న బ్రహ్మచారుల మేలుకోసము,—వాళ్ల దేహారోగ్యమును కాపాడడానికిన్నీ దేవదాసీలు అవసరమని వీళ్లు సిగ్గువిడిచివాదిస్తూవున్నారు. వ్యభిచార జీవనముగడిపే దేవదాసీలు లేకపోతే బ్రహ్మచారులు సంసారీకొంపలమీద పడతారని వీళ్లువ్రాస్తున్నారు. బలే! మహాబాగున్నాయి వీళ్ల ఊహాలు!

... ... ...

చెప్పేవి శ్రీరంగనీతులు, దూరేవి దొమ్మరిగుడిశెలు, అన్నట్టుగావుంటుంది యీసనాతన ఛాందసులయొక్క నడవడిక. వితంతువులు తమజీవితాన్ని వేదాంతపథాన్నిపోనిస్తూ భక్తిమార్గమే శరణ్యమనితలుస్తూ దినాలుగడపాలనిచెపుతూ రహస్యంగాపాపం వితంతువులను సంసారజీవనానికిదింపి ఆఖరుకువాళ్లను అవస్థలపాలుచేసి జీవితములను నట్టేటముంచుతున్నారు. అలాగు అమాయికలగు వితంతువులను అధోగతిపాలుచేసిన ఛాందససనాతనులే బయటకువచ్చి బిళ్లగోచీలు సవరించుకొంటూ వితంతువులు కృష్ణారామాఅంటూ దినములుగడపాలెగాని వివాహమేమిటివాళ్లకు, ఎవళ్ల కర్మను యెవళ్లు తప్పించగలరు? అంటూ వాదిస్తారు! ఇంతకన్నా పచ్చిఅబద్ధము, సంఘద్రోహము యింకొకటివుందా!

* * * *

ఈ క్రింది రెండు చిన్నపేరాలును బొంబాయి "ఇండియన్ డెయిలీమెయిల్" పత్రికలోనుండి తీసుకొనడమైనది.—

"సిడెన్‌హామ్ కళాశాలావిద్యార్థుల సమావేశపరచి వింటర్‌బోథమ్‌గా రుప

న్యసిస్తూ యిలా అన్నారు—బ్రిటిషుకామన్‌వెల్తు సమితియందుగల స్వాతంత్ర్యము నకు మెనయగు వాతావరణముగల వేరొండు దేశమీ భూవలయమం దెచ్చటనేని గలదా?''

—'లేదు, అటువంటి స్వేచ్ఛగలదేశం యెక్కడా లేదు. కాని స్వాతంత్ర్యము అరికట్టబడి 21 ఆర్డినెన్సులసహాయమున పాలనమును సాగించెడిదేశము యెక్కడన్నా వుందా! మహాత్మా గాంధీవంటి మేధాసంపన్నుడు బందిఖానాకంపబడినదేశ మింకొకటివుందా?—లేదు. ఇటువంటి పరిస్థితులలో ఇండియాదేశంలోని బంగారంకూడా బయటకుపోకుండా ఇండియాలోనే వుండేలాగున చేయరాదా?—ఆ, అక్కడమాత్రం భారతదేశానికి స్వాతంత్ర్యంయివ్వబడింది!" (ఇ. డె. మెయిల్.)

*　　　　*　　　　*

ఛాందసపు బ్రాహ్మణ్ణి నమ్మవచ్చునుకాని రాజకీయబ్రాహ్మణ్ణిమాత్రం నమ్మరాదని అంటూవుండేవారు మదరాసు జస్టిసువాదులు. కాని యిప్పుడు మదరాసీ బ్రాహ్మణులమీద ధ్వజమెత్తింది బొంబాయి "సండే ఎడ్వొకేట్" "మదరాసీ బ్రాహ్మణులు" అనే శీర్షికక్రిందశ్రీనివాసఅయ్యంగారిని, సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారిని చక్కగా—అంతేక్రమాన్ని అనుసరించి విమర్శించింది. దాని తర్జుమాయే యిది—

"ఇతరరాష్ట్రాలలోని స్వసంఘీయులగు బ్రాహ్మణులవలెకాకుండా మదరాసీ బ్రాహ్మణనాయకులు అన్నిశాఖలలోను అన్నివిషయాలలోను ప్రముఖస్థానం వహించడానికి అపరిమితమైన ఆసపడుతూవుంటారు. శ్రీమాన్ శ్రీవాసఅయ్యంగారు మొట్టమొదట ప్రభుత్వపుగుంపులో ప్రముఖస్థానానికి వచ్చారు. ఆ తరువాత ప్రజాసమూహములలో పలుకుబడి సంపాదించాలనుకుని కాంగ్రెసుసంస్థనుజేరారు. అందులో ప్రజాసమూహంయొక్క తత్వాన్నిగ్రహించి వాళ్ళను క్రిందామీదుచేసి కాంగ్రెసు అధ్యక్షుడయారు. ప్రథమాన్ని యీాయన అసహాయవాది. స్వరాజ్యపక్షం పలుకుబడి సంపాదించి ముందునకువచ్చిందనగానే ఆయన వెంటనే స్వరాజ్యపక్షీయులయారు. స్వరాజ్యపక్షముయొక్క ఆదర్శాన్ని కాంగ్రెసు ఆమోదించినదనగానే అయ్యంగారు సంపూర్ణస్వాతంత్ర్యాన్ని కోరారు; ఇంక కాంగ్రెస్‌యొక్క ఆదర్శనము సంపూర్ణస్వాతంత్ర్యంతప్ప వేరేదిన్నీకాదని నిర్ణయింపబడగానే, అయ్యంగారు సహకారవాదిక్రింద మారారు. ఇప్పుడాయన రాజకీయములలో యెక్కడా కనబడరు. అదేవిధంగా

శ్రీమతి ఆనీబిసెంటుగారు "హోంరూల్" ఆందోళన లేవనెత్తినప్పుడు సర్ సి. పి. రామస్వామిఅయ్యరుగారు, ఆ ఉద్యమములో పలుకుబడిగలనాయకుడుగా వున్నారు. ఆతరువాత ప్రభుత్వపు కోలాహలంలో ప్రతిభ సంపాదించాలనుకొని మదరాసుప్రభుత్వములో చేరారు. ఇదివరలో ఆయనచేసిన ఘనకార్యాలకు ప్రతిఫలంగా విల్లింగ్‌డన్ ప్రభువు అయ్యరుగారిని సిమ్లా ఉన్నతశిఖరాలకు ఒక్కమారు అమాంతంగా కొంత కాలంవుండేటందుకుగాను యెత్తివేశారు. అక్కడ యింక యెక్కువ అవకాశాలు, యేమిన్నీ కనబడకపోవడముచేత హిందూరాజులయొక్క దయను సంపాదించి వాళ్లకు సలహాయిస్తూ రాజ్యాలలో క్రొత్తక్రొత్త భూమి సంబంధమగు పద్ధతులు ప్రవేశపెట్టడానికి తనమార్గాన్ని త్రిప్పుకున్నారు. అందుచేత అయ్యరుగారు ఉత్తరానున్న ఆ ఉన్నతశిఖరాలనుండి ఒకమారుగా దక్షిణానవున్న తిరువాన్కూరులో వ్రాలారు. ఇంక ముందు వీరేంచేస్తారు. స్వదేశసంస్థానాలతో వ్యవహారం పూర్తిచేసేసరికి బహుశా హిందూదేశానికి స్వరాజ్యంరావచ్చు, అలావస్తే యీ యిద్దరు మదరాసీ బ్రాహ్మణ నాయకులున్ను మళ్ళీ ప్రజాపక్షంలో దూరవచ్చు. కాని ఏమిపల్లిటీలు!''

ఇంక దీనిమీాద నేను వ్రాయవలసిందేమీా కనబడదు. —అగ్నిహోత్రుడు.


పాడసంహారి.



ఇది శరీరమునయిరుకైన ప్రదేశములగు చంక, గజ్జలు, నడుము, వస్త్రముకట్టెడు నడుముచుట్టును పొత్తికడుపు మొదలగు చోటలలో కొంచెకొంచెముగలిగి దినదినము అధికముగాఅల్లి వ్యాపించి యెడతెగని మిక్కుటమగు తీటనుకలిగించి నిద్రభంగముచేసి ఇట్లనేక కష్టములను కలుగచేయు సాధారణ మేహపాడ, మేహకారికపాడ తీటకురుపులు, మొదలగు యితరచర్మరోగములను ఖండించి మనస్సును రమింపచేయ తగినదియును 3 దినములలో పైచెప్పినవ్యాధులను నివర్తి|చేయదగినది. ఒక అవున్సు 0-4-0

పండ్లపొడి.



ఈ చూర్ణములోకొంత యెత్తుకొని ఉదయములో పండ్లశుద్ధిచేయుచు వచ్చిన దిగువచెప్పిన వ్యాధులను స్వస్థపరచును. నోటి దుర్వాసననులో గొట్టి, పండ్లనుండి నెత్తురువచ్చుట, చీమువచ్చుట మొదలగు వాటిని నిలిపి యిగురువాచుటను స్వస్థపరచి పండ్లు జిలజిలమనుట మొదలగు సుఖజన్నివలనగలుగు సకలవిధ దంతరోగములు యావత్తున్ను ఆశ్చర్యముగ ఖండించి పండ్లకు బహుబలమునుగలుగ జేయును. ఒకటి పంపుటకు వీలుపడదు. 1 డబ్బి 0-2-0.

12 డబ్బీలు 1-4-0 6 డబ్బీలు 0-10-0

ధనలక్ష్మీ కంపెని, నెం. 6 వెంకటేశ మొదలివీధి, సౌకార్ పేట్, మద్రాసు.

టెలిగ్రాఫ్ అడ్రస్. "ఆనందబోధిని" మదరాసు. | టెలిఫోను నెంబరు. 3005 | పోస్టుబాక్సు నెంబరు. 167

కార్యాలయము :—లాయడ్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.

# ఆనందబోధిని.

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక.

సంవత్సర చందా 1-రూపాయ మాత్రమే.

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయాప్రాంతము లందుండు వారు సం॥ చందా రు 1-4-0 చెల్లించ వలయును.

ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటి సంచికలన్నియుకూడ పంప బడును. అట్లు సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందా ధనమును చందా దారులు మనియార్డరు మూలమున పంపునెడల అనవసరనష్టము కాకుండును. వీ. పీ. మూలమున పత్రిక పంపుమను నెడల నాలుగు అణాలు అదనపు నష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము. విలాసము మార్చు చందాదారులు ముందునెల 25 వ తేదీలోపుగ మాకార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీ లోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననే గాని విడిసంచికలు బడయలేరు.

### వ్యాసకర్తలు

వ్యాసములను పంపువారు పేజీకి ఒక ప్రక్కనే విడి యక్షరముల వ్రాయవలయును. వ్యాసములు క్లుప్తముగ నుండి పది పావుటావులకు మంచకూడదు. దూషణ, నిందాపూర్వకమగు వ్యాసములు ప్రకటింపబడవు. కార్యాలయమునకు పంపబడిన వ్యాసములు తిరిగి పంపబడవుగాన వ్యాసకర్తలు వ్యాసముల నంపుముందు నకళ్లునుంచుకొనవలెను. ఇందువచ్చు కథలు వ్యాసములు మున్నగువాటిలోన వచ్చు నామములు అంశములు కేవలము కల్పితమైయుండి యెవ్వరినిగాని యుద్దేశించివ్రాయబడి యుండవు.

### ప్రకటన చార్జీలు

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ మాస, వార పత్రికలు పదునైదు వత్సరములనుండిసకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందా దారులను గలిగియున్నవి. అట్టులే ప్రతి ఆంధ్రగృహము నలంకరింప జేయవలయునను తలంపుతో యీ పత్రిక చందా బహుస్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్ర మహాజనులూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభమునందగలరు. ఒక నెలకు ప్రకటనలకు యీ దిగువ రీతి చార్జి చేయబడును.

1 పేజీకి—రు. 20-0-0  $\frac{1}{2}$ పేజీకి—రు. 12-0-0  $\frac{1}{4}$ పేజీకి—రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

"ఆనందబోధిని" కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 167, మద్రాసు.

# నారాయణ సంజీవి

## తైలము



ఈఅపూర్వమైన తైలము యొక్క ప్రభావమును విశేషించి వ్రాయనలవిగాదు. వేయేల! యీ తైలమును వారమునకు రెండు స్నానములువంతున 10 స్నానములుచేయువారికి తిరని పైత్యము, పాండు దినములు జెందిన వాతజ్వరములు, 13 విధములజన్ని, గొంతు నరములలో గలుగు వ్యాధులను అస్తివెట్ట, అస్తిజ్వరం, కపాళసూళ, కండ్లమంట, తీట, గజ్జి, నవ్వ, పీనసం, ఒంటితలనొప్పి మొదలగు అనేక వ్యాధులను స్వస్థపఱచిదేహమునకు కాంతియున్ను సౌఖ్యమున్ను జ్ఞాపకశక్తియున్ను యిచ్చి కండ్లకు మంచిప్రకాశము కలుగజేయును.

ఎల్లప్పుడు చదువుటయందే మనసు యుంచు ప్లీడర్లు, చదువరులు, విద్యార్థులు విలేజీ మునసీపులు, కరణములు, జడ్జీలు వుపాధ్యాయులు మొదలగు యావన్మందిన్ని ఈతైలమును రాచుకొని స్నానముచేసినయెడల వాండ్లకు గలుగు వుష్ణము మైకము, తలచుట్టుట, సోమరితనము, కండ్లమంట ఈ వ్యాధులన్నిటిని ఖడించును.

దీనిధర 15 తులములుగల డబ్బి 1-కి 1-0-0.

# వెంట్రుకలూడచేయు

## చూర్ణము

ఈచూర్ణము కొంచెంతీసి నీటిలోకలిపి రంగించి రోమములుండుచోటికి పట్టించి 5 నిమిషములుంచి దళసరి కాగితముక్కతోగాని, కొటియాకుతోగాని ఊడ్చితీసినచో మందు పట్టించిన స్థలమున రోమం సులభముగా నూడిపోవును. మంటలు, మాడిపోవుట మున్నగునవి యుండవు. బుడ్డి 1-కి 0-8-0.

నరసిన వెంట్రుకలను

# నలుపుజేయు తైలము




దీనికంటె యెక్కువయగు తైలము యీ భూమండలమున లేదు. ప్రస్తుతము అనేకవిధములుగ తయారుచేయబడి విక్రయించుచున్న కప్పుతైలములు వెంట్రుకలను నలుపుజేయక బెస్తవెంట్రుకలవలె యెరుపుగాను, నలుపుగాను, బూడిదరంగుగాను చేసి వికారము కలిగించుచున్నది. మాయొక్క తైలము నరసినవెంట్రుకలకు పూసిన 5-నిమిషములలోగా నల్లనివెంట్రుకలవలెజేయును మిగుల కాంతియునిచ్చును. పైజెప్పిన వికారస్వరూపములు వీటియందుండవు. దీని చరిమినతర్వాత ముఖలక్షణమున్నుకలుగుటవలన వయోధిక్యముగల వారున్ను బాలురవలె కనబడుదురు. ఇదినిజము.

సీసా 1-కి ధర 1-0-0

ఫ్రెంచిదేశపు అందమైన శయ్యాగృహ పటములుగల

# ఫోటో ఆల్బము

స్పష్టముగా ఫ్రాన్సుదేశమందలి చక్కని సుందరీమణులయొక్క ఫోటోలనుండి తయారుచేయబడినది. పడకటింట్లలోను, బంగళాలలోను, అలంకారముగా నుంచుకోతగిన పటములివియే. తలపు పుట్టించునట్టి నానావిధములగు పటము లిందులో నున్నవి గనుక శృంగారచేష్టల తెగగుల నిపట ముల మూలముగా జూచి యానందించవచ్చును. 12 పటములుగల ఒక ఆల్బం వెల 1-12-0.



# అయఃతంగ ద్రావకము

భుజ ఆయుః కాంతసంజీవి-యగు ద్రావకంబుకు
భయంబెంతయును లేక-పానంబు సేయగ
వయోవంతుండై కామ- వాంఛాప్రసక్తిన్
జయంబొందు నిక్కంబు సందేహమేలా

ధాతువృద్ధికి సేవింప దగిన **లోహము** ఇనుము. ఇనుముతిన్న వారికి నలుపు, ముదుసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. దీనిని సేవించుటచే మునుపుండిన బలముకన్న విశేష బలము నిచ్చును. ఈ ద్రావకమును కొని సేవించి గుణములను గ్రహింపుడు.

## ద్రావక సేవనముచే గలుగు గుణములు

1. ఉష్ణముచే రాలెడు వెండ్రుకలు పెరుగును, 2. కాలుచేతులు, కండ్లమంటలు పోవును, 3, ముఖమునకు తేజస్సు నిచ్చును, 4. వాతమును ఉష్ణమును పోగొట్టును, 5. కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పులను పోగొట్టును, 6. ఆకలిని జీర్ణశక్తిని కలిగించును, 7. సడలిన నరములు బలిష్ఠముగ జేయును, 8. పచ్చ కామిలా, పాండువు, గుల్మము, కాళ్ళు చేతులువాపు, గుండెనొప్పి కలవారు 8-రోజులు సేవించిన జాలును. నెత్తురుపుష్టిలేనివారు 40 రోజులు దీని కొని సేవించిన జాలును. రోగములు పోయి సుఖమును పొందుదురు.

(అర్ధమండలం) 20 రోజులకువచ్చు మందు 1-0-0 (ఒకమండలం) 40 రోజులకువచ్చు మందు 1-12-0

# కృష్ణసంజీవి




ఈ ఔషధము వల్ల కుదురునట్టి వ్యాధులు. తలనొప్పులు, పార్శ్వనొప్పులు, బెణుకు, చిడుములు, గాయములు, వాపులు, దగ్గు, తేలుకాటు వీటి నన్నిటిని కుదుర్చుటకు ఇది దివ్యౌషధము. ఈ మందును నొప్పికలిగియుండుచోట 2 లేక 3 నిముషములు బాగా మర్దనా చేసినచో నొప్పులన్నియు మాయమగును. పసి పిల్లలకు కలుగు శైత్య నొప్పులకు సహా దీని వాడవచ్చును. ఇది ఒక్కొక్క కుటుంబములోను, ప్రతి ప్రయాణస్థులచేతిలోను యుండితీర వలయును.

దీని ధర బుడ్డి 1-కి 0-8-0, 12 బుడ్లు 5-0-0.

# "జి క్యూర్" అను మేహ తెలుపును

మూడు దినములలో నయముచేయును.

వేశ్యలతోడను, రోగులతోడను, అనేక స్త్రీలతోడను, సంసర్గము చేయుటవల్లను, యెల్లప్పుడును కామోపభోగమునందే యిచ్ఛగల వారగుట చేతను, అట్టివారికి అత్యుష్ణముచేత మేహరోగము, సవాయిపుండ్లు, బిరిశెగడ్డలు, తెలుపు, పసుపు, పచ్చ మున్నగు నానా విధ రోగములు గల్గుచున్నవి. వాటిలో ముఖ్యముగా ప్రమేహము మూత్రకృచ్ఛ్రము, మూత్రనాళమందు మంటలు, తెలుపు వ్యాధి, బట్టంటు మున్నగు క్రూరమగు వ్యాధులకు యిది మిక్కిలి అనుకూలమైన మందనుట నిశ్చయము. ఇందు విరేచనము కలుగజేయునట్టి గుణములేదు. పథ్యములేదు. దీనిని ఉపయోగించు పద్ధతి మందుతోటి నంపబడును.

బుడ్డి 1-కి 1-0-0

## ధనలక్ష్మి కంపెని, సౌకార్ పేట, మదరాసు.

---

అనేకులచేత యోగ్యతాపత్రములు పొందిన రిజిష్టర్డు ట్రేడుమార్కుగల


వెంట్రుకలు పెరుగు

# శకుంతలా పరిమళ తైలము



ఈ తైలములోగల రమణీయమగు వాసన చెప్ప నలవిగాదు. తలకు చరిమిదవ్వుకొనిన ఇరుగు పొరుగు ఇండ్లకుకూడా వాసన ఘుమాయించును. వెంట్రుకలనుచక్కగ పెరుగనిచ్చును మెదడుకు చలవకలుగనిచ్చును. కండ్లకు చల్లదనమునిచ్చును, మెదడు యందుండు రోగములను శుభ్రముగా నివారించి కంటి యందు నీరుకారడం, తలలోనుండు కురుపులు, వెంట్రుకలు పగులుట, మయకం, తలత్రిప్పుట, దేహమునందు తీట, గజ్జి, నవ్వ, చమటగబ్బు, కలబందకంపు, మనోవ్యాకూలం, జ్ఞాపకమరుపు మొదలగునవి పోగొట్టి జ్ఞాపకశక్తి కలుగజేయును. ముఖమునకు తేజస్సునిచ్చును. ప్రస్తుతము కొందరు వుపయోగములేని చమురును, లేనిపోని వర్ణనల వర్ణించి పెట్టలేని పేరుపెట్టి అనేక విధములుగా పత్రికలు ముద్రించి ప్రచురించుచున్నారు. అటువంటి డాంభికపుమాటలనునమ్మి మోసపోవలదు. కొందరు మమ్మల ప్రోత్సాహపరచినందున ఈ చమురు అనేకవనమూలికల రసములతోను మనోహరమగు వాసనద్రవ్యములును చేర్చితయారు చేయించి వేలకొలది సీసాలు విక్రయించి అనేక యోగ్యతాపత్రములను పొందియున్నాము. ఒకసీసాకొని పరీక్షించిచూచిన నిజముతెలియును. 5 తులములు సీసా 1-కి 0-12-0.

## ఉదరక్రిమి సంహారబిళ్ళలు



ఈ బిళ్ళలో ఒక సంవత్సరపు శిశువులకు అర్ధబిళ్ళయును, ఇతరులకు ఒకటి లేక రెండుబిళ్ళలు చొప్పునను యిచ్చినయెడల కడుపులోనుండుచిరుపురుగులును ఏలికపాములును సునాయాసముగా బయలుపడును.

8-బిళ్ళలు 0-6-0

## కుండలాది తైలము



చెవిలో చీముకారుట చెవిలోఘోష చెవిపోట్లు పైత్యంయివితీరును డైరక్షను నోటీసులో చెప్పినట్లు రెండుపూటలును రెండు మూడుబొట్లవంతున చెవిలోవిడిచి 2 నిమిషముల పిదప వంచి వేయవలయును.

ఒక ఔన్సు సీసా 1-కి 0-4-0

## నేత్రరోగనివారిని తైలము



ఈ తైలము ప్రతిదినము వుదయం కన్నులకు వుపయోగించిన యెడల కన్నునొప్పి, పోట్లు, మూతపడుట, నీరు కమ్ముట, మబ్బుగా నుండుట, కన్నుమంటలు నేత్రవాపులు మొదలయిన వ్యాధులను హరించును. ఈతైలము వుపయోగించుతూ వచ్చినను నేత్రములకు చెడుపు లేక సులోచనము వేయక నే ఉండవచ్చును. డబ్బి 1-కి 0-8-0.



## వెంట్రుకలు పెరుగు

## సువాసన చుక్కలు

ఇవి మంచినూనెయందుగా లేక కుంకాయనూనెయందుగాని కలిపి ప్రతిదినము కురులకు రాసుకువచ్చినను కురులు మర్రి వూడలవలె పెరుగును ఇవి చరుముతూవచ్చిన పేనులు, చుండు ఇవి అన్నియు చేరక కురుపులురాక మెదడునకు బలముకలిగించును.

బుడ్డి 1-కి 12 అణాలు.


## నీలగిరి యూకలిప్టస్ ఆయిల్




ప్రసిద్ధి జెందిన ఒక అనుభవ వయిద్యునివలన ఈ తైలము కనిపెట్టబడినది. ఇది వాంతిభేది, ప్లేగువ్యాధి, తేలు మొదలైన విషజంతువులకాటు, కత్తి వగైరాలతో నరుకుగాయములు, నరములు, సులుకు, వేడినీళ్లుతగిలి కాలిన బొబ్బలు, చితికిన బొబ్బలు, ఇంఫ్లూయంజా, మలేరియా, సకలవిధ జ్వరములు, దగ్గు, కక్కువాయి దగ్గు, వాయువు, పల్లుపోట్లు, పండ్లునొప్పి, తలనొప్పి, ఒంటి తలనొప్పి, కన్నుమంటలు మొదలయిన వ్యాధులను ఖండించదగిన ఈ దివ్యౌషధమును ఒకరుకొని ఉపయోగించిన మరొకరున్ను మిమ్ములను పలుమారు నడుగుదురు.

ఒకఅవున్సు బుడ్డి 1-కి 0—4—0, డజను 1-కి 2—8—0.

## 130 సామానులు అణగిన పెట్టె

| దీని వెల | | దీని వెల |
|---|---|---|
| రు. 2-12-0 |  | రు. 2-12-0 |

సామానుల జాబితా:— 18 క్యారట్ గోల్డుపాలీగల అందమయిన పౌంటన్ పేనా 1, ఇమిటేషన్ రత్నవుంగరాలు 2, షరటు గుండీలు 12, రవ్వలు పెట్టిన బ్రూచ్ 1, జపాన్ నూతనబొమ్మలు 6, అందమైన ముఖముచూచు అద్దము 1, దంతపు దువ్వెన 1, మడతకత్తి 1, అందమయిన సాదా కత్తి 1, కాంబినేషను నూతన బీగపు వుంగరమున్ను గొలుసున్ను 1, మేలయిన పెన్సిలు 12, పెన్సిలు మూతక్లిప్‌తోటి 1, పెన్ హోల్డరులు 6, మేలయిన నిబ్బులు 12, మనిపర్సు 1, ఇంకిబుడ్డి 1, ఇంకిమాత్రలు 12, సెంటుబుడ్డి 1, ట్రాన్స్‌ఫరు పటములు 32, అందమయినసేఫ్టీ పిన్నులు 25,

మొత్తం 180 సామానులుగల పెట్టె 1-కి 2-12-0,

## మిన్‌సారం అను స్కాంతవుంగరము



ఈ వుంగరమున యుండు స్కాంతశక్తి యెప్పటికైనను చెడవు. ఈ వుంగరము వున్నంతవరకు వాటియందుగల శక్తి మారదు. ఇవి బాల బాలికలు, స్త్రీ పురుషులు ఉపయోగించవచ్చును. వుంగరం 1-కి 1-8-0, వుంగరములు 8-కి 8-12-0.



# కాఫ్ కియూర్ అను క్షయహారి

ఈ మందు పుచ్చుకొనిన కఫదగ్గు, ఉబ్బు దగ్గు, శ్వాసదగ్గు, క్షయదగ్గు, దగ్గుటవలన కలుగు గొంతు మంట, గొంతు కరకరపు, నిద్రలేకపోవుట, శీతలమైన వస్తువులను భుజించుట వలన కలుగు దగ్గు మొదలగు దగ్గులను ఖండించి కఫమును బయటికి వచ్చునట్లు జేయును. 4 దినములలోనే దీని గుణము తెలియగలదు.

ధర బుడ్డి 1-కి 1-0-0.

# దేవదారి సత్తునూనె



ఈ మహా దేవదారి నూనె అనేక వనమూలికల సరములు, మేలైన దేవదారిసత్తు, అవుపాలు మొదలగు యనేక సామానులుచేర్చి తయారుచేయబడినది.

ఈ నూనె వారమునకు రెండు మారులు శిరమున రాసుకొని తలఅంటు స్నానము చేస్తే కన్ను మంటలు, కంటిలో నీరు కారుట, చెవిలో పోట్లు, తలబారం, మెదడు ఉష్ణము, ఒంటికాల నొప్పి, పాలేస్వరం, పైత్యపాండు, పచ్చకామాల, హస్తిజ్వరము, నాలుక యెండిపోవుట, కాళ్లు చేతులు మంటలు, శరీరము రము తెలుపగుట మొదలగు మేహ రోగములను నివారించును. ఈ నూనె తలకు రాస్తూ వచ్చుటవలన వెంట్రుకలు నల్లగాను నిడుపుగా పెరుగును వెంట్రుకలు కొనబగులుట, రాలుట; మొదలగున్న మానును, శరీరము పరిమళముగా నుండును. తలఅంటుస్నానము చేసిన దినమున శీతలమైన వస్తువులు భుజించకూడదు, పగటి నిద్ర, స్త్రీ సంభోగము మొదలగునవి పనికిరావు. ధర ఒక సేరు నూనె డబ్బి 1-కి రూ. 1-12-0.

అర సేరు „ „ 1-0-0.

# సర్వమేహ నివారణి ద్రావకము

ఈ ప్రసిద్ధి చెందిన ద్రావకము, ఉదయము సాయంకాల రెండుపూటలు చొప్పున 10 దినములు పుచ్చుకొనిన బహుదినములుగా దేహములో యిమిడియుండు మేహరోగములు, మేహ వాయువు, ధనుర్ వాతము, కాళ్లుపట్లు మేహము వల్ల కలుగు రణములు, పగల్లు, గ్రంధి మొదలగు వ్యాధులను పొడుచ్చును. కఠినపత్యములేదు. పాలు పెరుగు మొదలగునవన్నియు భుజించవచ్చును, విరేచనము, బలహీనము, ఆయాసము మొదలైనవి కలిగించక సుఖముగా వ్యాధినిఖండించును. ధర సీసా 1-కి 1-8-0.

గమనించుడు!   స్త్రీల పాలిటి వరప్రసాదము!!   కొని పరీక్షించుడు!!!

# పుత్రసంతాన సంజీవినూనె



స్త్రీల యొక్క గర్భమున పురుగులుచేరి ఇంద్రియమును నాశపరచుటచేతను పదేపదే భోగేచ్ఛ చేయుటవలనను గర్భకోశమునందు కండపెరిగి రక్తగడ్డయున్నను, వాయువు, పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టివారు యీ నూనెను ఉదయం సాయంకాలములందు 1 లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు గమించినచో గర్భకోశనమున నుండు అనేకవిధములగు రోగములను నివర్తించి వెంటనే గర్భము నిలుచునటులు జేయును.

ధర 1-కి 2-0-0.

## మన్మథ స్తంభన మాత్రలు



స్నేహితులారా! అనేకులనేక రకములుగా తయారుచేసి అనేక పేర్లు కల్పించి పంపుచుండు మాత్రలను మీరు చవిచూచియే యుందురు. అయితే గుణమును మాత్రము వీరెరిగియుండరనుట నిశ్చయము. మాయొక్క స్తంభనమాత్రలట్టివి కావు. ఈమాత్రలలో నొకటి సాయంకాలము ఆరుగంటలకు నోటవేసుకొని మ్రింగి తర్వాత పాలు తాంబూలము వీటిని పుచ్చుకొన్న పిదప ప్రవర్తించి చూచినచో మహత్తయిన సుఖానందమును పొందగలరు. అనుభవించి చూచినవారికే దీని తత్త్వము తెలియును. ఈ మాత్రలను డైరెక్షనులో చెప్పినమేరకు 10 రోజులు సేవించిరేని పురుష సింహమువలె బలము, తామరపుష్పమువంటి ముఖకాంతియు, శౌర్యము, ధైర్యమున్ను కలుగును. పలుచబడిన యింద్రియమును గట్టిపరచుటకు దీనివంటిది వేరెయ్యను లేదు. ఉపయోగించు విధము మందుతో కూడా పంపబడును. వెంటనే వ్రాయుడు. డబ్బి 1-కి 2-0-0.



## పురుషులు ఉపయోగించు రబ్బరుసాధనము

ఇదియొక అద్భుతమైన గొట్టము. పురుషులు సంభోగకాలమందుపయోగించుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. స్త్రీలకుండు అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటే వేరేదియు ఉపాయము లేదు. దీనిని అందరునుపయోగించవచ్చును. దీనివలన కీడేమియు కలుగదు.

ధర 1-కి 1-0-0.

## స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము

శాస్త్ర పరిశీలన మొనర్చి గర్భనిరోధమున కిదియే యని తెలుసుకొనబడిన సాధనమిదియొకటియే. మేలైన రబ్బరుతో తయారు చేయబడినది. పట్టుదారముతో కూడ పంపబడును. పై చెప్పిన సాధనము నెట్లు వాడవలయునో ఆవిధానమును తెలుపునట్టి కాగితమును కూడ పంపెదము. పాశ్చాత్యులీగొట్టమునే ఉపయోగించుచున్నారు.

ధర 1-కి 2-8-0.

## కస్తూరి మాత్రలు



శరీరములో ఏయొక్క వ్యాధి కలుగకుండ యుండ కోరువారు, ప్రతిదినము భోజనానంతరము తాంబూలముతో గాని లేక ఉత్తినేగాని, ఈ మాత్రను సేవించుచూ వచ్చినట్లయితే, పడ్లనొప్పులు, అజీర్ణము, వైత్యవాయువు, జలదోషము, మొదలగు వ్యాధులను ఖండించును. జీర్ణశక్తి గలిగించి నోటియందున్న దుర్వాసన, నోటిపుండ్లను పోగొట్టును, గర్భిణీస్త్రీలు ఈమాత్రను సేవించిన ప్రసవకాలమందు గలుగు సీతలం, జన్ని, సైత్యం మొదలగువ్యాధులనుండి తప్పించుకొనవచ్చును.

పిల్లలనుండి పండు ముసలివాండ్రకును గలుగు కపం, దగ్గు, కొంతులో గురగురపులు, జ్వరం, తలలో బారం, మొదలగు వ్యాధులకు వయస్సునకు తగినట్లు 2 మొదలు 4 మాత్రలు వరకు ఇచ్చిన గుణము కలుగును.

ధర బుడ్డి 1-కి 0-12-0.

ధనలక్ష్మీ కంపెని, సౌకార్ పేట, మదరాసు.

# సర్వ తేలు విషసంజీవిని

(రిజిష్టర్ ట్రేడ్డుమార్కు)

మందు పడినతోడనే విషము పారిపోవును! ఏడ్పుతో వచ్చువారు నవ్వుతూ పోవలయును!!

ఈమందువల్ల గుణము లేదని ఋజువుచేయువారికి 100 రూపాయలు బహుమతి.




మనదేశములో ఈమందు ప్రతియింటిలోను ముఖ్యముగా యుండితీరవలయును. ఇది ఆంగ్ల, యునాని, ద్రవిడ, ఆంధ్ర వయిద్య నిపునులవలన మెప్పుదలపొంది యున్నది. యెన్ని దినములు నిలువయుంచినను ఈమందుయొక్క గుణము మారదు. తేలు, నండ్రగబ్బ, జట్టి, పాము, ఎలుక, ఇంకను యితర విషజంతువుల విషములను రెండు నిముషములలో పరిశుద్ధముగా నివారణ కలుగజేయును,

ప్యాకెట్టు 1-కి 0-8-0.
తపాలా ఖర్చు 0-4-0.

ఒకేసారి 3 ప్యాకెట్లు కొనువారికి
తపాలాఖర్చుతో సహా 1-8-0.

,, 12 ప్యాకెట్లు కొనువారికి
తపాలఖర్చుతో సహా 5-0-0.

వర్తకులకు 100-కి 25 చొప్పున కమిషను యివ్వబడును

## ఓటోలీల సెంటు




ఈ సెంటు మిక్కిలి వాసనగలది. దీనిని మీ యొక్క చేతిరుమాలులో లేక చొక్కామీద వేయించికొనిన 2 రోజులయినను వాసన మానవు. ఇందులో ఆల్కహాలు, సారాయం మొదలగు నవేమియు కలుపలేదు. ఈ సెంటు బహురమ్యమైన చిన్నపెట్టెలో చిన్న అద్దము మూదితోటి సొగసైన బుడ్డిలో ప్యాకుచేసియుండుట వల్ల క్రిందపడినను విరిగిపోవుటకున్ను వీలుపడదు. ట్రావిలింగు చేయునప్పుడు సదా జేబులోనే వుంచుకొనవచ్చును.

ఒక డ్రాం ధర 1-0-0. అర డ్రాం 0-10-0.

## శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే రచియింపబడిన గ్రంథములు

| | రూ. | అ. |
|---|---|---|
| "జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృతము" మూడవకూర్పు, 1,276-పుటలును, 48-పటములును గలది. (కాలికోబయిండు) ... ... ... | 4 | 4 |
| "జీవ బ్రహ్మైక్యసార మంజరీద్విపద" 100-పుటలును, 2-పటములునుగలది. ... | 0 | 4 |
| గూఢార్థసంగ్రహసహిత శ్రీ భగవద్గీతాశాస్త్రము ఇది, 672-పుటలును, 8-పటములునుగలది. ... ... ... ... ... | 2 | 4 |
| శరీరదేవాలయ రహస్యార్థ పారిజాతము ... ... ... ... | 0 | 6 |
| శ్రీ కబీరుదాసుచరిత్రము ... ... ... ... ... | 2 | 4 |
| మన్మథశాస్త్రము ... ... ... ... ... | 0 | 12 |

# రతిమన్మథులవలె మీరుకూడ యేల సుఖముగ జీవింపరాదు?

## శాస్త్రానుకూలమగు సంసార జీవనము

యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన అవశ్యకత యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీనకామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్రస్త్రీలు కామశాస్త్రమును క్షుణ్ణముగ పఠించుచుండెడివారు. అట్లులే రాచయువకులుకూడ కామకళ నెరిగియుండెడివారు. అందువలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యోపగృహావర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడవారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు. వారిశాస్త్రవ్యాప్తమునకు పాటుపడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుకాని కానవచ్చుటలేదు. నాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమూల రాజస్థానములందో చిక్కువడియున్నది, జనుల అందుబాటులో లేవు,

కాన యిటీవలనే మేముకొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జతచేయ వలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువది మూడు విపులప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారు వారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుసబడియున్నవి. నాయికా నాయకులు వారి వారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి స్త్రీ పురుష వర్తనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయ గలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించుటెట్లు బంధనలయొక్క యవసరము మున్నగువిషయములన్నియు యీ గ్రంథమందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీ పతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొలుకు రీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొనితీరవలయును.

గ్రంథము వెల 1 కి రూ. 2. పోస్టుకర్చు అ. 7.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

రెండు గ్రంథములు ఒకేమారు కొనుచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

## ఆపదనుండి రక్షించునది!

## అందరిని యాదరించునది!!

సుప్రసిద్ధ ద్రవిడ గ్రంథకర్తయగు మూశి రాజగోపాల భూపతిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 250 పేజీలుగలది. 16 చిత్రపటములతో గూడినది. దళశరి కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండుచేయబడినది.

వెల రూ. **1-4-0.** ఆనందబోధిని చందాదారులకు రూ. **1-0-0.**

పోస్టుఖర్చు ప్రత్యేకము.

# మతివంచన దీపిక.

ముఖ్యముగా గమనించ వలసిన విషయములు.

ధర్మదేవతయు, సత్యదేవతయు తలవిరబోసి నాట్యము చేసిన పుణ్యభూమియగు మన భరతఖండమున, కలిప్రవేశమునుండియు ప్రజలు ప్రకృతికి లోనై ధర్మచింతనుండి తప్పి యధర్మ చింతకు వశులై యల్లలాడుచున్నారు, దాని ఫలితముగ దేశమున క్షామదేవతయు, ప్రజలకు సోమరితనమును తాండవమాడుచున్నది, ఇట్టిస్థితికి దేశము పాల్పడుటవలన, వంచన, అబద్ధము, పంచమహాపాతకములు, కనివిని యెఱుగని విధములగు మోసములు, దినెదినే క్రొత్త మాదిరీలుగ పరిణమించు వ్యాపారమున మోసము, వ్యవసాయమున మోసము, వేడుకలలోను మోసము, వైద్య మాంత్రీకమున వంచన, జ్యోతిషమునను మోసము, హోటళ్ళలోను మోసము, రైలులోను మోసము, స్టీమరులోను మోసము, నీతిసభలలోను మోసము, దేశసేవలోను మోసము, దేవాలయములలో మోసము తటాకములలో మోసము, ఇటుల ప్రజలు ప్రవేశించు చోటెల్ల మోసములుగనే కనబడుచున్నది. ప్రపంచమంతయు నిటులే మోసమయముగ నుండుటచే, నిర్వచకులగువారు ఇట్టి మోసముల జిక్కి పరితపించుచున్నారు. కాన నా మోసములకు వశులు కాకుండుట కీగ్రంథములో 121 మోసములు మిక్కిలి సాధనభూతముగ నుండునటుల వ్రాయు మోసకార్యములెటుల జరుగుచున్నదనియు దాని యాంతర్య రహస్యములు వీగ్రంథమున వివరముగ వ్రాయబడియున్నది. దీనిని చదువుట వలన వంచకుల మాయాజాలములనుండి తప్పి యన్నిటను జాగ్రతగలిగి యుందురనుట నిశ్చయము. మోసములకు జిక్కి చేతిద్రవ్యమును వారబోసికొనక సమర్థులై యుండుటకిది మార్గము తప్పక జూపును. ఇదిగాక ద్రవిడభాషలో నప్పటికే మూడు ముద్రణలు అయిపోయి నాలుగవ ముద్రణ జరుగుచున్నని.


ఆంధ్రమేః చదువు ఆంధ్రసోదరుడా!

# నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొననిచాగలదా?

అటులైన నేడే ప్రారంభింపుము.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది, అట్టియవసరమున అందరును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును, చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రమునే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్లభాషను నేర్చుకొనుటకు అవకాశము కల్పింప బడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై విపులమైయున్న,

# ఆనంద ఆంగ్ల భాషా బోధిని.




వెంటనే తెప్పించి చదువుకొనవలయును, ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషు భాషను నేర్చుకొని యెక్కువ లాభము సంపాదించు చున్నారు. ఈ గ్రంథమందు అక్షరములు, వాటిఉచ్చారణ, పదములు, వాటిధ్వని, వాక్యములు, వాటి రూపము, వాక్యము నెట్లు సునాయాసముగ వ్రాయుట, ప్రయోగించుట మున్నగు విషయములన్నియు ఆంధ్రమునను, వాటి ముందు ఆంగ్లమునను వ్రాయబడి యున్నవి, ఉపాధ్యాయుడు లేకుండ, ఆ కొరతపాఠకునకు లేకుండ చేయగల దిదియొక్కటియె గ్రంథము.

ఈ గ్రంథసహాయమున ఆంగ్లమును చదువుట, వ్రాయను, సంభాషించుట కొలదిమాసములలోన నేఅలవాటుపడవచ్చును. పదివత్సరముల కాలములో నేర్చుకొను ఇంగ్లీషుభాష ఆరుమాసములలో నేర్చుకొనవచ్చును. ఈ ఉత్తమగ్రంథనుందు ఆంగ్లకథలు 16 నిండు పేజీలచిత్రములును గలవు. 728 పేజీల యీ బ్రహ్మగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి ఆంధ్రుడును చదువవలయును.

పుస్తకము వెల 2 రూపాయిలు. పోస్టేజి 8 అణాలు.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

ఈ పుస్తకము ద్రావిడభాషలో కూడ నున్నది. వెల రు. 2.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

అత్యద్భుతములు! అపూర్వములు!! నీతిబోధకములు!!!

# కుటుంబ వినోద కథలు.

వెల] ఈ పుస్తకమునందు అడంగియుండెడి 13 అద్భుతకథల సూచిక. [రూ. 1-8-0

1. పతివ్రతాధర్మము, 2. ధనము వచ్చినటులే పోవును, తల్లి చేసిన మేలు, 4. పైకము పుస్తకమందు కులము వెం... యందు, 5. పాత్రమెఱింగి బిచ్చము పెట్టుము, 6. గోత్రమెఱింగి కన్యక నిమ్ము, 7. ప్రేమగల భార్యయుఁ దెలివిలేని భర్తయు, 8. భర్తను సన్యసింపజేసిన భార్య, 9. భర్తను జంపిన భార్య, 10. భార్యను జంపిన భర్త, 11. నవనాగరికత, బాలాంబ చేసిన బహుమోసము, 13. చిత్తమున గిలంగిన చిత్రాంగి లేక కంట్లగప్పెడి కామము.

మిత్రులారా! మన దేశమునందు ప్రతికుటుంబమునందును సోదరుల మూలముననో, జ్ఞాతుల మూలముననో, తల్లిదండ్రుల మూలముననో. పుత్రుల మూలముననో, పుత్రికల మూలముననో, అత్తమామల మూలముననో, అల్లుని మూలముననో, కోడలిమూలముననో, అవ్వమూలముననో, తాతమూలముననో, బంధువులమూలముననో, స్నేహితుల మూలముననో, నౌకరులమూలముననో, మఱి యితరుల మూలముననో, ఎట్టులో ఒకవిధమున మనస్తాపము లేర్పడి కలహములు క్రమక్రమముగా బెరిగి కోర్టులకెక్కుటట్టు లేర్పడుటయును, కొట్లుదెబ్బలు, హత్యలు మున్నగు నవమానకరములగు సంభవము లేర్పడుటయు నీకాలమున సర్వసాధారణమైయున్నది. అట్టి ఘోరములగు విపత్తులకు లోనైనకుటుంబము లీ "కుటుంబ వినోదకథలు" అను పుస్తకమును గొని తమ కుటుంబములోనివారి కిచ్చినచో, వాని యందలి నీతిబోధకములగు కథలను బఠించి సన్మార్గముల నెఱింగి పైగనిన ఘోరవిపత్తులకు పాల్పడక దమజీవితమును నడపుకొనగలుగుదురనుటకు సందియము లేదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సకలసర్వగుణ అదృష్టదీపిక 1 భాగం | 0-10-0 | మహామంత్రరహస్యము | 2- 8-0 | రామగురుబోధా మృతసారతత్వ విచారము | 0-12-0 |
| ,, ,, 2-వ భాగం | 0-14-0 | అగస్త్య పంచపక్షుల శాస్త్రము | 1- 8-0 | | |
| పులిప్పాణి వైద్యరహస్యము | 1- 8-0 | పంచపాండవ అజ్ఞాతవాసము | 1- 8-0 | సత్యహరిశ్చంద్ర | 0-12-0 |
| వ్రణచికిత్స | 0- 8-0 | కాశీరామేశ్వర యాత్రాదర్పణము | 0-12-0 | సరస్వతి కళ్యాణపాటలు | 0- 8-0 |

0- 8-0 ... పతివ్రతల కథలు | 0-12-0 | యోగాభ్యాసము ...

# మిత్రద్రోహము.

ఇదివఱకిట్టి నవల వెలువడలేదు? ఇది అపరాధాన్వేషకనవల? తిన్నయింటికి వాసాలెంచు దుష్టునివలె నొకడు స్నేహితునిమూలమున బాగుపడి స్నేహితుడు చెల్లుబడిగల వాడు కాగా తనసౌభాగ్యము లభింపకపోరయోగదాయని వగచి తాను ఒకతెనుచంపి ఆనేరము నితనిపై మోపుట మొదలగునవి చాలయద్భుతముగను శోకరసపూరితముగా నుండును. నిగకెట్టు మూలమున నిజము బయలుపడుట.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 8 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు రు. 0-6-0 మాత్రమే.

# లీలా లేక సురేంద్ర నగరమణి.

భారతీయులందఱును రాజ భక్తిగలవారనుట కరతలామలకమువంటిది. అట్టి రాజభక్తి యీగ్రంథమున ననేకచోటులఁ గథారూపంబునఁ జూపఁబడియున్నది. "తిన్నయింటి వాసాలెంచుట" యను వాక్యోక్తి యీకథలో వచ్చు అంకిరెడ్డి వృత్తాంతమును జక్కగా వివరింపఁబడియున్నది. తనకు మేలు చేసినవారికిఁ గీడుచేయ దలంపుగొని యందులకై యీయింటికి రెడ్డిపన్నినకుట్రలు చదువఁజదువ నింపై భయావహంబై యుండును. తనకు ముందు వెనఁకలు దెలియని లీలా మదనమంజరులకు రోగిన చేసిన మహోపకారము అంకిరెడ్డితల దన్నినట్టులుండును. "రాజు నాడు వేధించిన దేవుడునిలిచి వేధించును" నీతినిదెలుపు వృత్తాంతముచదివి యెఱుంగఁదగినదేగాని నోటజెప్ప సాధ్యంబుగానిది. "బెదరినవానికి లోకమంతయు పిశాచమయ"మన్నట్లు దైవప్రీతిగా సహాయముచేయవచ్చిన ధరణిరాజును గడ్డిదొంగయని భావించి యవమానకర కార్యంబుల లీలాచేయుట కరుణాశోకరసంబుల కాస్పదంబు. సకలసౌభాగ్యంబుల కాస్పదంబైన దైవవంబు చూచుటకై లీలా ధరణిరాజులు, మదనమంజరీ మనమోహనులు అంకిరెడ్డి దర్వీకరుఁడు చేసినప్రయత్నములు చదువంజదువ నానందప్రాయమై యుండును. బాలురకు మాతృపితృభక్తియు, స్త్రీలకు పతియందలిప్రేమయు పురుషులకు రాజవిశ్వాసమును వర్ధిల్లును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 1 0 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# యశోదర.

రాజాంతఃపురమునకు వెనుకప్రక్కననుండు తోటలో నొక ముదుసలి యాడుదయు నొకపడుచు నొక పొదరింటఁ గూర్చునియున్నారు. వారుండు నోటికే రాజప్రియయు వచ్చుచున్నవారు, ముదుసలిది నిజముగా నాడుదికాదు. ఆడవేషముఁ దాల్చిన యొక ముసలిజోస్యుఁడు రాజునకు ప్రియుఁడు, అంతఃపురముననుండు వారియొద్దనే రాజమర్మంబుల నెఱింగి జోస్యము చెప్పుచుండెడివాడు, పలుదినములదొంగ యొకనాటికిఁజిక్కునని నేటికి వీఁడు రాజునొద్దఁజిక్కెను. మిగులసారవంతము చదివినగాని యిందలిరుచి తెలియదు. చక్రవర్తికడకు నొకసందేశముగొని యశోధరవచ్చుచుండ ధీరభిలుండను నొకదొంగ ఆమెనెత్తికొనిపోబడెను. దీనిచదివినవారికే నన్నియుఁ జక్కగాఁదేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0-12-0.

ఆనందబోధిని చందాదారులకు 0-10-0 మాత్రమే.

# శ్రీ నానాజీవ వాదకట్టళై

శ్రీ నానాజీవ వాదకట్టళై అను శ్రీ నానాజీవ వాద ఏర్పాటు గ్రంథము శ్రీ శేషాద్రి శివులచే వ్రాయబడి శ్రీ చిన్మయానంద స్వాములవారిచే కేంద్రీకరింపబడి చిన్నసైజున ముద్రింపబడినవి. ఇందు ప్రకృతిస్వరూపము, జీవుల నిరూపణములు, కర్మత్రయముల స్వభావములు, తత్వముల క్రియలవిధము మున్నగు విషయములయందు పొందుపరుపబడినవి. చిత్రపటములతో కూడిన ఈగ్రంథమును ఆధ్యాత్మిక చింతనముగల ప్రతియాంధ్రుడును చదువవలయును. వెల 8 అణాలు.

## మాయా రాక్షసుని జయించిన మనోరమ.

ఇందొక పడతి తనపతినిగానక యతనికట్టి విపత్తు మూడినదోయని యెంచి, పురుషవేషంబుధరించి వెదుకబోవుటయు, నాయాదేశంబుల ప్రజలకుంగల కష్టంబుల నివర్తింపఁజేయుచు, నచటచట వివాహంబులాడుచు నాకన్నెలకుఁ దగుబుద్ధులంజెప్పి వారిని దనకు సహాయులుగా చేసికొనుచు దనమగని నుంచియుండిన రాక్షసునింజంపి తావివాహంబాడిన కన్యలఁ దనమగనికి బెండ్లిచేయుట మొదలగు మనోహరంబులగు కథలతోనిండి చెవులకింపయి చదువఁ బెంపయియున్నది. పురుషులేగాక స్త్రీలును దీనింకొని చదివిన భర్తలయెడ తమకుండవలసిన భయభక్తులు వలపులు మొదలగునవియెఱుంగ నగును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

## స హో ద ర ప్రే మ

ఇది దొరతనమువారి వలన పాఠశాలలకు అంగీకరింపబడి యున్నది.

ఈ పైపేరునుగల క్రొత్తనవలవంటిదాని నిదివఱకెన్నడును జదివియు వినియునుండరు ఇందొకడు తనతమ్ముని యాత్మహత్యనుండి తప్పింప నానేరంబు నన్నరయే చేసినటుల నిందమోపుట మిగుల పరితాపకరంబుగను నాశ్చర్య జనకంబుగా నుండును తల్లియది సత్యమనినమ్మి పుత్రునిద్వేషించుట యధికపరితాపము నిచ్చును. తమ్ముడుచేసిన నేరంబును దానుజేసినటుల నొప్పుకొనుట కరుణాభరంబై యుండును. అదియిదియను నెందుకు, ఈకథయందు పితృమాతృభక్తి పుత్రవాత్సల్యము సోదరసౌహార్ధము మొదలగు నీతులనుదెలుపుచు రసంబులకాకరమై చదువువారికి వినువారికి నింపును సొంపును గలిగించుచుండును, చదివి యానందించినవారికి నీనవలాయందలి స్వారస్యము తేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

## జగదేకరంభ.

జగదేకరంభయన నీమనమే జగదేకరంభ రంభయన దేహసౌందర్యముచే తెలుగంటివారిని మెప్పించు నది యని యనుకొనకుడు. ఈ పతివ్రతామతల్లికా కథను జదివిచూడుడు, సౌందర్య మొకటియేగాక కులవిద్యాతారుణ్య సౌజన్య శ్రీబలదాన శౌర్యకరుణా శోభితయై లోకుల నెటుల మెప్పించినదికందురు. అశ్లీల వాక్యంబులచేనిండిన పుస్తకముల మీసోదరీమణులకును భార్యలకిచ్చి యేల మొగము ముడువఁజేసెదరు? ఇందు నెట్టి యశ్లీల భయములుండదు కథానాయకి పంచముఖ రాక్షసుని మాయోపాయము చేసి జంపుట చదువ జదువ మనోహరము. మనోరమ కథవలెనే యిందు నొకకథకు సాటిగాజెప్ప నుపకరలనేకముగలవు ప్రతికథయందును ఆనందముయాధస చుండును. చదువు వారలకేగాని ఇతరలకు పట్టిడుము పట్టుపడనిదగుటచేత గ్రంథమునుకొని చదివి యానందింపుడు.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

## అత్తల యార్భాటమున కోర్వని కోడండ్ర ప్రలాపము

ఈ పుస్తకమును నత్తలగువారలు ఆర్భాటంబులమాని తమకోడండ్రను కూతుండ్రవలె భావించి వారికి వలయునవి సమకూర్తురను తలంపుతో వెలియిడనుంకించితిమి. దీనియందు అత్తలైనవారలు తమ కోడండ్రను యేరీతిని వేపుకొనితిందురో యాపతుద్ధ అన్నియు నెనిమిది గోడండ్ర సంవాదములో ముగింపడియున్నది, ఈ పుస్తకము మాత్రము కోరువారు వాటిధరతోటి అర్ధణాబిళ్ళ పంపవలయును. వెల అ. 2.

# ఐరోపాఖండ యుద్ధ చరిత్రము.

గతించిన 8 సం॥ ఐరోపాఖండమున జరిగిన ఘోరయుద్ధమును గురించిన చరిత్రమంతయు నొకటి యువదలక ఆరంభము మొదలు ముగియునంత వఱకును గొప్పపుస్తకరూపముగ వ్రాసి యెన్నటికి నుపయోగించునటులఁ బ్రకటించియున్నాము. ఈ మహాసంగ్రామమునకు కారణములు, గతించిన 100 యేండ్లనుండి బహువిధంబుల నేర్పడుచుండినవి. ఐరోపియా చరిత్రముల నుండియు, ఐరోపియా పత్త్రికలనుండియు నాకారణంబుల గైకొని విస్తరించి వ్రాసి యుద్ధముచేయు విధాయకంబులను యుద్ధమునందు నడచుకొనఁదగిన ప్రవర్తనలను వివరించి "ఐరోపాఖండ యుద్ధచరిత్రము" అనుపేర వెలియిడియున్నాము ఐరోపాఖండమునందలి రాజాంగవిషయంబుల సులభముగ నెఱింగికొనుటకు ఈగ్రంథము పెద్దచరిత్రముగను, ముఖ్యాధారముగను పనికివచ్చునటుల తేటతెనుగున వ్రాయబడియున్నది. యుద్ధమున వాడుకొను ఆయుధములును, వాని నిర్మాణములును అనేక చిత్రపటములచేఁ జక్కగాఁ దెలియునటులఁ జూపబడియున్నది. చిత్రపటములనగా పోటోయెత్తి దానినుండి సిద్ధపఱుపఁబడిన అఫ్టోన్ పటములు. ఈ యుద్ధచరిత్రమునకనియే మేలైనవిగా దాదాపు 100 పటములు గలవు.

గ్లేజు కాగితములలో ముద్రించినది 1, 2 భాగములు రూ. 1-0-0. తపాలఖర్చులు వేరు.
ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# సహదేవశాస్త్రము.

వెల 2 అణాలు.

గొడ్లకు చికిత్సచేయు గ్రంథము. పద్యమునకు తాత్పర్యము.

ఈ గ్రంథమున ఇదివరకు పద్యములు మాత్రముండునది. అవి తప్పుల తడకలై చదువుట కసాధ్యమై కండ్లకు తెలియని అక్షరములతో ముద్రించి యుండెను. ఆతప్పులుగల పద్యములును చదివి ఒక అర్థమునకు మరొక అర్థము జేయునట్లుండెను. అట్టిలోపములను నివారించి పద్యములను చక్కగ సవరించి వాటికి తగిన అర్థములతో తాత్పర్యము వ్రాయబడియున్నది. వీటిని చదివి పశువులకుగల రోగములను గుర్తెరిగి రోగమునకు తగినట్లు ఔషధముల నివ్వవచ్చును. ఔషధములు తయారుచేయు విధముకూడ చక్కగా వ్రాయబడియున్నవి.

# హస్తరేఖాశాస్త్రము



విశదముగా తెలియగల 300 చిత్రములతోగూడి స్త్రీ, బాలురు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంథముచేత ఆయుస్సు, వివాహలాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము. సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేకవిషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంకను. విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గుసాధనంబులన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీని నామూలాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్పసాహసింతురనుట నెంతయు సందియంబులేదు. దీని వెల 2-0-0.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అహల్య | 1 | 0 | 0 | శ్రీకృష్ణమిత్రీయ దశాంతర్దశ నిర్ణయము | 1 | 8 | 0 |
| పంచపాండవుల వనవాసము | 0 | 8 | 0 | నవనీతారిష్టము | 0 | 8 | 0 |
| దాంపత రహస్యములు | 1 | 0 | 0 | సహస్రశిరచ్ఛేద అపూర్వ చింతామణి 2-వ భాగము | 2 | 0 | 0 |
| శ్రీరామ అశ్వమేధయాగము కాలికోబయిండు | 2 | 8 | 0 | సుజ్ఞానరత్నావళి | 0 | 8 | 0 |

| | |
|---|---|
| జ్ఞానప్రదీపిక అను మలయాళప్రశ్నలు. | 1-8-0 |
| ,, గ్లేసు కాలికో | 2-0-0 |
| పడకటింటి రహస్యాలు | 1-0-0 |
| ,, గ్లేసు. | 1-8-0 |
| ,, లండన్ రాయల్ ఎడిషన్ | 2-0-0 |
| సమ్మోహనశాస్త్రము అందు అదృష్టరాజము (ప్రాక్టికల్ మెస్మరిసమ్ అందు హిప్నాటిసమ్) గ్లేసు | 1-8-0 |
| ఇందుకు అభ్యాసనాచక్రము | 0-4-0 |
| శ్రీ సీతారామాంజనేయ సంవాదము | |
| టీకాతాత్పర్య విశేషార్థ సహితము | 3-3-9 |
| ,, కాలికో | 3-0-0 |
| ,, గ్లేసు కాలికో | 8-8-0 |
| రసయోగ రత్నాకరము,తాత్పర్య సహితం | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| ,, గ్లేసు కాలికోబయిండు | 1-4-0 |
| వైద్యవిధానము గ్లేసు | 0-8-0 |
| ,, కాలికో బైయిండు | 0-12-0 |
| షడ్రుతు పాక రత్నావళి గ్లేసు | 0-6-0 |
| సుశ్రుత శారీరస్థానము పటములతో చిన్నసైజు గ్లేసు కాలికోబయిండు | 2-8-0 |
| నాడీ నిదానము | 0-3-0 |
| అనుపమానమంజరి గ్లేసు | 0-8-0 |
| సర్వశాస్త్రము గ్లేసు | 0-8-0 |
| బృహజ్జాతకము క్రొత్త కూర్పు | 1-8-0 |
| ,, గ్లేసు చక్కని కాలికో బయిండు | 2-0-0 |
| సుశీల మైనావతి అను పతివ్రతా శిరోమణి యొక్క కథ. | 0-8-0 |
| శ్రీబాలవైద్యసుధాబ్ధి | 2-8-0 |
| పుట్టుమచ్చలఫలము | 0-2-0 |
| కాలగుణాదర్శనము అను శ్రీతిరుపతి వేంకటేశ్వర శతకము | 0-2-0 |
| కన్యకాంబా తారావళి ఇందు భక్తిరసమైన పద్యములు గలవు. | 0-2-0 |
| ఆంగ్లేయ ఔషధయోగములు | 0-12-0 |
| మనోవశ్యతత్త్వశాస్త్రము (హిప్నాటిసమ్) | 0-5-0 |
| శివస్తోత్రామృతము | 0-4-0 |
| వికటకథా నీతి ప్రవాసనము | 0-6-0 |

| | |
|---|---|
| కపట వేశ్యానాటకము-యక్షగానము | 0-10-0 |
| బాణాసుర యుద్ధము, పదము | 0-12-0 |
| జగత్ప్రసిద్ధమగు కల్కి పురాణము | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| అష్టోత్తరశత సహస్రనామకదంబము | 1-0-0 |
| తెనాలి రామలింగని వినోద కథలు | 0-4-0 |
| నేనేదొంగను 170 పేజీలు గ్లేసు | 0-8-0 |
| శమంతసేన | 0-4-0 |
| మరకతవల్లి, నవల చిన్నసైజు గ్లేసు | 0-10-0 |
| ,, కాలికోబయిండు | 0-14-0 |
| స్త్రీపురుష ప్రేమ రహస్యములు | 1-0-0 |
| భజనకీర్తనలు | 0-6-0 |
| గ్రహస్థాశ్రమ రహస్యములు | 1-8-0 |
| నాగడి కూతురు | 0-2-0 |
| రామాబాయి (బొంబాయిలో జరిగినకథ) | 0-6-0 |
| బట్టి విక్రమాదిత్యుని కథ | 2-0-0 |
| స్త్రీభక్త విజయము | 0-8-0 |
| వినోద కథా కల్పవల్లి గ్లేసు కాలికో | 4-0-0 |
| సకల సర్వగుణ అదృష్ట దీపిక | 0-8-0 |
| పెద్దచ్చు వేమన పద్యములు | 2-0-0 |
| ,, గ్లేసు | 2-8-0 |
| సిద్ధమూలికా రహస్యము | 1-0-0 |
| నాబండ బ్రతుకు | 0-2-0 |
| మజిలీ కథలు | 1-0-0 |
| మొగముండ | 0-2-0 |
| హస్తశాస్త్రము 300 చిత్రములతో | 2-0-0 |
| పులిప్పాణి వయిద్య రహస్యము | 1-8-0 |
| శుష్కవేదాంతతమో భాస్కరము | 1-4-0 |
| మరణవేదన | 0-3-0 |
| మంత్రసాని శాస్త్రము | 1-0-0 |
| జన్మశాసనము సంతాన నిరోధము | 2-0-0 |
| చోర శోధకుడు (నవల) | 1-4-0 |
| సువర్ణకేసరి కృష్ణ సేన (నవల) | 1-0-0 |
| ప్రియ దర్శిని (నవల) | 1-4-0 |
| రత్నాబాయి ,, | 0-8-0 |
| కలియుగ దర్పణము (నాటకము) | 1-0-0 |
| మనోరమా విజయము ,, | 1-0-0 |
| ఆంధ్రవిజయము ,, | 1-0-0 |

# ఆనందబోధిని

## ప్రథమ సంపుటము.

500 పేజీల కథలు, వ్యాసములు, పద్యములు, చిత్రములు,
హాస్యము గల సంపుటము.

కాలికో బైండు చేసినది గృహములకు గ్రంథాలయములకు అలంకారము.

ప్రతి 1-కి రూ. 1-8-0 మాత్రమే.

కొలది కాపీలుమాత్రమే కలవు. (అంచెకూలి ప్రత్యేకము)

మేనేజర్:
ఆనందబోధిని కార్యాలయము,
పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

---

## ఏజంట్లు కావలెను.

మంచిలాభము తక్షణమే వ్రాయుడు.

మా ఆనందబోధిని పత్రిక తరఫున పనిచేయుటకు యీ దిగువ నగరములందు చురుకుగ పనిచేయగల యేజంట్లు కావలయును. ఏజంట్లుగా పనిచేయువారికి మంచి లాభముకలదు.

ఏజంట్లు కావలసిన స్థలములు.

| | |
|---|---|
| నెల్లూరు | కాకినాడ |
| గుంటూరు | అనకాపల్లి |
| తెనాలి | విశాఖపట్నము |
| బెజవాడ | రంగూన్ |
| రాజమహేంద్రవరము | విజయనగరము |
| అమలాపురము | బరహంపురము |

వివరములకు వ్రాయుడు.

మేనేజర్:
ఆనందబోధిని కార్యాలయము,
పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

## ఆనందబోధిని ఏజంట్లు

నిడదవోలు
కే. సి. చెన్నకేశవయ్యగారు.

---

నెల్లూరు:
పూరుపిల్ల వెంకటసుబ్బయ్యగారు,
రాయజీవీధి.

---

విశాఖపట్నం:
అందే కృష్ణమూర్తి బ్రదర్సు,
పుస్తకవ్యాపారులు.

---

తిరుపతి:
ఎస్. అబ్దుల్ అజీజ్,
పెద్దకాపువీధి.

**ఇతర నగరములందు ఏజంట్లు కావలయును.**

---

**ఆనందబోధిని**

**సంవత్సర చందా 1 రూపాయి**

**విడిసంచిక 2 అణాలు.**

**ఆనందబోధిని కార్యాలయము**

**పోస్టుబాక్సు నెం. 167, మదరాసు.**

PRINTED & PUBLISHED BY N. MUNISAWMI MUDALIAR,
AT THE "ANANDA BODHINI" POWER PRESS,
NO. 6, LAWYER CHINNATHAMBI MUDALI STREET, SOWCARPET, MADRAS.